ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY





మంగళవారం 7 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 15 | Tuesday 7 April 2026 | Vol.No 28 Issue No .15 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

# ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

- తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు
- ఏప్రిల్‌లో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

### ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు
### ఈ యేడాది ఆకుపచ్చ రంగులో సారె
### పిప్పి సభలో సిఎం రేవంత్ ప్రకటన



ఆదిలాబాద్,ఏప్రిల్6 : గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి మిగతా2లో..



# బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ

- 225 కోట్లతో అధునాతనంగా పునర్నిర్మాణం
- ఆధునీకరణ పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన
- ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ
- మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సిఎం

మిగతా2లో..



## హామీలను అమలు చేసిన ఘనత మాది

- పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీలకు కార్యరూపం
- మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క



ఆదిలాబాద్,ఏప్రిల్6 : అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ. 1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ. 22,500 మిగతా2లో..

## తెలంగాణ ప్రభుత్వంపై విజయన్ విమర్శలు

- కేరళ సిఎంతో చర్చకు సిద్ధమని రేవంత్ సవాల్



హైదరాబాద్,ఏప్రిల్ 6 : తెలంగాణ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేరళ సిఎం సపినరయ్ విజయన్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వంపై కేరళం సీఎం పినరయి విజయన్ విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. తెలంగాణ అభివృద్ధిపై మీతో చర్చకు తాను మిగతా2లో..



## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

- అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్ 6 : భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా మిగతా2లో..

## హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

- ఇరాన్‌పై తీవ్రపదజాలంతో విమర్శలు
- లేదంటే సర్వనాశనం చేస్తాని ట్రంప్ వార్నింగ్
- లెక్కచేయకుండా ప్రతిదాడులకు దిగుతోన్న ఇరాన్



మిగతా2లో..

## ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

- ఏ మేరకు అమలు చేశారు ప్రజలను అడగండి
- కేరళకు వెళ్లి అబద్ధాలు ప్రచారం చేయడం కాదు
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



మిగతా2లో..

## తమిళనాడులో తండ్రీ కొడుకుల లాకప్‌డెత్ కేసు

- 9మంది పోలీసులకు మధురై కోర్టు ఉరిశిక్ష ఖరారు



చెన్నై,ఏప్రిల్ 6 : లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధ్యులైన 9మంది పోలీసుకలు ఉరిశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చింది. తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన్‌కుళంకు చెందిన తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మిగతా2లో..

## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

### మాజీ ఐపిఎస్ డిటి నాయక్‌తో కవిత భేటీ



హైదరాబాద్,ఏప్రిల్6 : ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి మిగతా2లో..

## అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ జారీ

- నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల పక్రియ
- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక



హైదరాబాద్,ఏప్రిల్ 6 : జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల పక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా2లో..

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఊరూవాడా జెండా ఎగరేసిన పార్టీ శ్రేణులు
- రాష్ట్ర కార్యాలయ వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు పివిఎస్ మాధవ్
- పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు



విజయవాడ,ఏప్రిల్6 : ఏపీ వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా మిగతా2లో..

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

- ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం
- 47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్



అమరావతి,ఏప్రిల్ 6 : బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ మిగతా2లో..

# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

- భూమిలో నీరు ఇంకితేనే సేద్యానికి సాధ్యం
- నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి
- నీటి భద్రతలో రైతులు భాగస్వామ్యం కావాలి
- గతంలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు చేపట్టాం
- మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత'లో సిఎం చంద్రబాబు
- మావిగన్ పేరుతో అమరావతిని అడ్డుకునే కుట్రలు అంటూ విమర్శలు




అనంతపురం,ఏప్రిల్ 6 : బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో మిగతా2లో..

## తెలంగాణ ప్రభుత్వంపై విజయన్ విమర్శలు

సిద్ధమని కేరళం సీఎం పినరయి విజయన్‌కి సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఏప్రిల్ 7వ తేదీన కేరళ రాజధాని తిరువనంతపురంలో ముఖాముఖి చర్చకు సిద్ధమని పినరయి విజయన్‌కు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. తెలంగాణలోని పాత డేటాతో సీఎం విజయన్ విమర్శలు చేశారని వివరించారు. 2023 డిసెంబర్ నాటికే ఆ పాత డేటా శకం ముగిసిందన్నారు. తెలంగాణ వృద్ధి రేటు టాప్‌లో ఉందని వివరించారు. 2024-25లో తెలంగాణ జీఎస్‌డీపీ 10.1 శాతం వృద్ధి సాధించిందని తెలిపారు. పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేశామని చెప్పారు. అలాగే 25.36 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చామని తెలంగాణ సీఎం సోదాహరణగా వివరించారు. గడచిన 28 నెలల్లో 67,763 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని గణాంకాలతో సహా వివరించారు. కేరళంలో బ్రెయిన్ డ్రైన్ పెరిగిపోయిందంటూ సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఆ రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధి సైతం కుంటుపడిందని తెలిపారు. ప్రముఖ నటుడు మోహన్ లాల్ ఫేమస్ డైలాగ్ 'నీ పో, మోనే విజయన్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేరళం అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున కేరళంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళంలోని పినరయి విజయన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దాంతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు కేరళ సీఎం సంధించారు. దీంతో కేరళ సీఎం వ్యాఖ్యలకు కౌంటర్‌గా సీఎం రేవంత్ స్పందించారు.

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగురవేసి ... నాయకులు, కార్యకర్తలకు స్వీట్‌లు తినిపించారు మాధవ్. నేటి నుంచి గ్రామపంచాయతీల్లో బీజేపీ ఆధ్వర్యంలో 'మన ఊరు.. మన జెండా' పేరుతో కార్యక్రమం ప్రారంభంకానుంది. దేశంలో విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం చేసిందని పీవీఎన్ మాధవ్ తెలిపారు. అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ అనేక రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టిందన్నారు. పొత్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి నుంచి సంపూర్ణ మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు బీజేపీ బలపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాల దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్ష్యంగా అడుగులు వేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసిందని సీఎం చంద్రబాబు పోస్టు చేశారు. 'భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతి, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూ, సమగ్ర అభివృద్ధి, దేశ సేవ కోసం నిరంతరం కృషి చేస్తోంది. పార్టీ వ్యవస్థాపక నేత నుంచి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ తన నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేగంతో పనిచేస్తోన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్.. ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో'.. దేశ సేవలో బీజేపీ మరెన్నో విజయాలు సాధించాలని, 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ

అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలతో ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్లోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

## తమిళనాడులో తండ్రీకొడుకుల లాకప్‌డెత్ కేసు

మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, ఆయన కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. కొవిడ్ కారణంగా 2020లో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సేపు మొబైల్ షాప్ తెరిచి ఉంచినందుకు స్థానిక వ్యాపారి జయరాజ్, అతడి కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరిని సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. ఆ తర్వాత జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. జూన్ 23న కొన్ని గంటల వ్యవధిలో ఇద్దరూ మరణించారు. పోలీసులు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టి హింసించడం వల్లే వారు చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీంతో ఆ సమయంలో డ్యూటీలో పోలీసులను సీబీఐ అధికారులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తండ్రీ కుమారులపై పోలీసులు మోపిన అభియోగాలు కూడా అబద్ధమని తేలింది. ఈ కేసులో ఒక మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని.. స్టేషన్‌లోని బల్లలు, లాఠీలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె వెల్లడించింది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు సీసీటీవీ రికార్డింగ్‌లు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా డిలీట్ అయ్యేలా పోలీసులు సెట్ చేసినట్టు అధికారులు గుర్తించారు. పోలీసులు పెట్టిన హింస వల్లే తండ్రీకుమారులు మరణించినట్లు ధ్రువీకరించారు. నాటి నుంచి ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాద పూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

దరఖాస్తులు ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూటినీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన జర్నలిస్టు ఆన్‌లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రిడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్‌లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ

నిర్మల్,ఏప్రిల్6 : నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం.. మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారని ప్రశస్తి. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు.. గర్భాలయం, అర్ధ మండపం, రాజగోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంటశాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు..

## హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

వాషింగ్టన్,ఏప్రిల్6 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై బూతులతో రెచ్చిపోయారు. తాను ఎంతగా హెచ్చరించినా హార్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవకపోవడంతో ట్రంప్ తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఇరాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. హార్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని హెచ్చరించారు. మంగళవారం పవర్ ప్లాంట్ డే. బ్రిడ్జి డే. అన్నీ కలిపి ఇరాన్‌లోనే జరుగుతాయి. దీనికేదీ సాటిరాదు. హార్మజ్ జలసంధిని తెరవండి. లేకుంటే ఇరాన్‌లో కాదు. నరకంలో ఉన్నట్లే. చూస్తూ ఉండండి. అల్లాను ప్రార్థించండి అంటూ ట్రంప్ పేర్కొన్నాడు. అంతేకాదు.. ఇందుకోసం రాయలేని రీతిలో బూతు పదాల్ని వాడాడు. హార్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాల్సిందే అని ఇరాన్‌కు ఇప్పటికే ట్రంప్ హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. తాను చెప్పినట్లు చేయకపోతే ఇరాన్‌లోని బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. తీవ్రంగా గాయపడిన తమ ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని ఇరాన్‌లోని పర్వత ప్రాంతాల నుంచి రక్షించామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. పగటిపూటే.. దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేశామన్నారు. పౌరులకు, విమానాలకు ఎక్కువ ప్రమాదం ఉండే ఇలాంటి ఆపరేషన్ చాలా అరుదని చెప్పారు. అయితే, ట్రంప్ హెచ్చరికను ఇరాన్ తేలికగా తీసుకుంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. ఇరాన్ కూడా కువైట్, బహ్రెయిన్‌లోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తోంది. అలాగే, తమ దేశంలోని పౌర కేంద్రాలపై దాడులు చేస్తే తాము కూడా మరింత బలంగా దాడి చేస్తామని ఇరాన్న ఇప్పటికే హెచ్చరించింది. ఇంకోవైపు ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ రాజధాని అయిన బీరుట్‌పై దాడులు చేస్తున్నాయి. అలాగే, ఆదివారం అమెరికాకు చెందిన యుద్ధ విమానాల్ని కూల్చివేశామని ఇరాన్ తెలిపింది. సీ-130 అనే రెండు రవాణా విమానాల్ని, రెండు బ్లాక్ హ్యాక్ అనే హెలికాప్టర్లను కూల్చినట్లు తెలిపింది. మరోవైపు అణు ఆధారిత విద్యుత్ క్షేత్రాలపై దాడుల వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని ఇరాన్ ఆందోళన వ్యక్తం చేసింది. రేడియో ధార్మిక పదార్థాలు భూ, జలాలు, వాతావరణంలోకి విడుదలయితే ఇరాన్‌తో పాటు ఇరాన్ ఆవల కూడా మానవ, పర్యావరణ విపత్తులకు దారితీయవచ్చునని పేర్కొంది. అందువల్ల అమెరికా, ఇజ్రాయిల్ తమ దేశంలోని అణు విద్యుత్ స్థావరాలను లక్ష్యం చేసుకొని చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించాల్సిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెర్రెస్‌కు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఒక లేఖ రాశారు. ఈ లేఖను ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇరాన్‌లో పనిచేస్తున్న ఏకైక అణు విద్యుత్ ప్లాంటుపై పదే పదే జరుగుతున్న దాడులు పశ్చిమాసియాలో మానవ, పర్యావరణ ప్రమాదాలకు దారితీస్తాయని అరాగ్చీ హెచ్చరించారు. బుషెహర్ స్థావరంపై జరుగుతున్న దాడులను సహించలేని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రేడియో ధార్మిక పదార్థాలు కలుషితమైతే ఇరాన్ సరిహద్దులకు ఆవల కూడా తీవ్ర పరిణామాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. బుషెహర్ ఎ÷-లాంటుపై నాలుగుసార్లు దాడి జరిగిందని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ ద్వారా ఆయన తెలియజేశారు. రేడియో ధార్మిక పదార్థాలు విడుదలైన పక్షంలో టెహ్రాన్ కంటే గల్ఫ్ సహకార మండలి సభ్య దేశాలకే ముప్పు ఎక్కువ అని చెప్పారు. ఇరాన్ యుద్ధం కారణంగా పెరుగుతున్న చమురు ధరలతో లాభాలు దండుకుంటున్న ఇంధన కంపెనీలపై పన్నులు విధించాలని ఐదు యూరోపియన్ దేశాల ఆర్థిక మంత్రులు సూచించారు. ఈ మేరకు జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, ఆస్ట్రియా దేశాల ఆర్థిక మంత్రులు ఈయూ కమిషన్‌కు ఓ లేఖ రాశారు. 'మనమంతా సంఘటితంగానే ఉన్నామని, చర్య తీసుకునేందుకు సిద్ధమేనని సంకేతం పంపడానికి ఇలాంటివి అవసరం' అని వారు అభిప్రాయపడ్డారు. చమురు కంపెనీలపై భారీగా పన్నులు విధించడం ద్వారా సామాన్య ప్రజలపై భారం తగ్గుతుందని వారు తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో ఐరాస శాంతి పరిరక్షక కేంద్ర కార్యాలయానికి చెందిన 17 నిఘా కెమేరాలను ఇజ్రాయిల్ ధ్వంసం చేసింది. కోస్తా ప్రాంతంలోని నఖురా పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ కెమేరాలను ఇజ్రాయిల్ దళాలు ధ్వంసం చేశాయని లెబనాన్‌లో ఐరాస తాత్కాలిక దళాల (యునిఫిల్) ప్రతినిధి కండిస్ అర్డియల్ తెలిపారు. పట్టణంలో తిష్ట వేసిన ఇజ్రాయిల్ సేనలు అక్కడి భవనాలను పెద్ద సంఖ్యలో నేలమట్టం చేశారని ఆమె అన్నారు.

## నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిం దని అన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు.. అదే సంపద సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు. రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొప్పున మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు.మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైకాపాపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. రాష్ట్రంపై పగబట్టారు.. ఇష్టానుసారం మాట్లాడుతు న్నారు. అమరావతి దేవతల రాజధాని.. పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని.. అది అమరావతి అని సీఎం స్పష్టం చేశారు.

## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉత్సాహపరిచేలా పలు అంశాలను పేర్కొన్నారు. మన కార్యక్రమం చురుగ్గా ముందుకెళుతోంది. ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలపై తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. మంచి పురోగతి కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి భాజపా కట్టుబడి ఉంది. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు.

## ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

నల్లగొండ,ఏప్రిల్6 : కేరళం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి గొప్పలు చెప్పడం తప్ప, అక్కడ రేవంత్‌ను చూసి ఓటేసేదెవరిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలయ్యాయని నిరూపించగలరా అని సవాల్ చేశారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు ప్రజలకు ఇచ్చిన హామీలపై సర్కారును ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. సీఎం స్థాయిని రేవంత్‌రెడ్డి దిగదార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్తును అభాసుపాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ఎక్కువ కాలం ప్రజల్లో నిలువలేరని అన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి రేవంత్ మన పరువు తీస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో తిరిగి తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. ప్రధాన అంశాలైన గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ పద్దులపై చర్చలు నడుస్తున్న సమయంలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాడని వివరించారు. గజ్వేల్‌లోని మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు ఆఫీసుపై చేసిన దాడి ప్రభుత్వ కార్యాలయంపై దాడేనన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ మంత్రి పార్లమెంట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై నెగెటివ్‌గా మాట్లాడారని, ఆయనకు తన శాఖపై పూర్తి అవగాహన లేదన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో ఆ నియోజకవర్గ ప్రజలతో రెఫరెండం పెట్టిస్తే తెలుస్తుందన్నారు. బయటకు వస్తే కాంగ్రెస్ అంటూ, విచారణ జరిపితే ఎమ్మెల్యే పదవి పోతుందని బీఆర్ఎస్‌లో ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం ఊసరవెల్లి రాజకీయాన్ని తలపిస్తున్న దన్నారు. మేడారం జాతరలో నాసిరకం పనులు చేయడంతోనే రెండు టన్నుల బండరాయి బాలుడి కాలుపై పడి తీవ్ర గాయాలవడంతో వైద్యులు ఆపరేషన్ చేసి కాలు తొలగించారని అన్నారు. ప్రమాదాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో భూగర్భ జలాలు సమృద్ధి ఉంటే కాంగ్రెస్ పాలనలో అడుగంటుతున్నాయని, దీంతో వ్యవసాయ బావుల్లో రైతులు పూడిక తీస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని, ప్రజాపీడిత పాలన అని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఫ్యాక్ష న్ రాజకీయాలు, దాడులకు సీఎం రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే దిక్కుతోచని స్థితిలో కాంగ్రె స్ దాడులకు తెగబడుతున్నదన్నారు. హామీలు మరిచి దాడులతో డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారికి ఎలా బుద్ధి చెప్పాలో తెలంగాణ ప్రజానికానికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

## ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులు గా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు

గత ప్రభుత్వాల హయాంలో పంపిణీ చేసిన చీరల రంగులు, నాణ్యతపై ప్రజల్లో భిన్నభిప్రాయాలు ఉండేవని గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం మహిళల మనసు గెలుచుకునేలా కొత్త నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో జరిగిన భారీ బహిరంగ సభలో మహిళా లోకానికి బతుకమ్మ శుభవార్త చెప్పారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు తమ ప్రభుత్వం ఇచ్చే చీరలు కేవలం వస్త్రాలు మాత్రమే కాదని.. అవి పుట్టింటి వారు ప్రేమతో పెట్టే 'సారె' అంత పవిత్రమైనవని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గతంలో పాలపిట్ట రంగు చీరలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఈసారి అంతకంటే ఆకర్షణీయమైన, మహిళలకు ఎంతో ఇష్టమైన 'చిలుక పచ్చ' రంగు చీరలను అందించబోతున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేకమైన చిలుక పచ్చ రంగు చీరలను వచ్చే డిసెంబర్ నెలలో పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పండగలు, శుభకార్యాల సమయంలో ఆడబిడ్డలు గర్వంగా ధరించేలా నాణ్యమైన చీరలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళల గౌరవాన్ని పెంచేలా, వారి ముఖాల్లో చిరునవ్వులు చూసేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు.

## హామీలను అమలు చేసిన ఘనత మాది

కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగు తున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప.. మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవని భట్టి విక్రమార్క అన్నారు.

**డాక్యుమెంట్ పోయినవి.**

పేరు భూక్య మురళి తండ్రి దేవేందర్, వృత్తి - ప్రభుత్వ ఉద్యోగి, చిరునామా:- ఇంటి నెంబర్ :-3-166 మైసమ్మవాగు అక్కన్నపేట్, గండివెల్లి - జిల్లా - సిద్దిపేట, తెలంగాణ రాష్ట్రం - 505466. డాక్యుమెంట్ నెంబర్ : 930/1995 గల డాక్యుమెంట్ తేది: 22-03-2026 నాడు స్థలం: నర్సాపూర్ చౌరస్తా, సిద్దిపేట పట్టణంలో డాక్యుమెంట్ పోయినది. సర్వే నెంబర్: 1041, ప్లాట్ నంబర్ - 103. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కి సంప్రదించగలరు. సెల్ ఫోన్ నెంబర్: 9949072046.

**డాక్యుమెంట్ పోయినవి.**

పేరు వంగర సంతోషికుమారి తండ్రి- కేశవులు, భర్త -కావేరి రమేశ్. వృత్తి :- ప్రభుత్వ టీచర్ చిరునామా : ఇంటి నెంబర్ : 9-4-2, గాంధి చౌక్ సిద్దిపేట, జిల్లా : సిద్దిపేట, తెలంగాణ రాష్ట్రం - 502103 డాక్యుమెంట్ నెంబర్ : 2925/2006 గల డాక్యుమెంట్ తేది : 25-03-2026 నాడు స్థలం : నర్సాపూర్ చౌరస్తా సిద్దిపేట పట్టణంలో డాక్యుమెంట్ పోయినది. సర్వే నెంబర్ : 57/అ ప్లాట్ నెంబర్ 146 దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కి సంప్రంచగలరు. సెల్ ఫోన్ నెంబర్: 9949072046

# సంపాదకీయం

## సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే !

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజ వాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది. ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్రబాబు పట్టు బట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్ల ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50 శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

నిజామాబాద్, ఏప్రిల్ 05 :( విజన్ ఆంధ్ర ) భారత మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంటేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ ఆకుల ఉమారాణి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత అంబేద్కర్ భవన్ ఆవరణలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని, వారు చేసిన కృషిని భావితరాలకు తెలియజేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రభుత్వం అధికారకంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, పూలే వంటి మహనీయుల కృషి ఫలితంగానే నేడు మనమంతా గౌరవప్రదమైన స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్నామని కలెక్టర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన ఓ మేధావిగానే కాకుండా మంచి వక్తగా, మానవతా దృక్పథం కలిగిన నాయకుడిగా ప్రజాదరణ పొందారని అన్నారు. బీహార్ రాష్ట్రం పాట్నాలోని పది ఎకరాల విస్తీర్ణంతో కూడిన గాంధీ మైదానంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం సభకు ఆదరణ దక్కకుండా చేసేందుకు ఆనాడు ఆయన రాజకీయ ప్రత్యర్థులు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయడం బాబు జగ్జీవన్ రాం కు ఉన్న ఆదరణకు నిదర్శనం అని అన్నారు. ఇలాంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు తమ ప్రతిభను మెరుగు పర్చుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల జీవిత విశేషాల గురించి తెలుసుకొని, వారి అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అంకిత భావంతో కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు మాట్లాడుతూ, దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం బడుగు, బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో అహరహం శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం సమాజంలో సమానత్వం కోసం పరితపించిన మహనీయుడని కొనియాడారు. జయంతి కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి రాజ్ గంగారాం, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.సుమన్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఇటీవలే మృతి చెందిన ప్రముఖ దళిత నేత సిద్ధిరాములును ఈ కార్యక్రమం సందర్భంగా స్మరిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## కల్తీ లేని ఆహారంతో ఆరోగ్యం పదిలం
## జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల ఏప్రిల్ 6 (విజన్ ఆంధ్ర): ఫుడ్ పాయిజన్ అయితే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రజలు కల్తీ లేని ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మొదటిరోజు సోమవారం ఫుడ్ సేఫ్టీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. గద్వాల గాంధీ చౌక్ లోని పాత డిఎంహెచ్వో కార్యాలయం వద్ద జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఇంట్లో కూడా ఎప్పటికప్పుడు వేడిగా వండుకొని భుజించాలన్నారు. ఆహారాన్ని వండే ముందు చేతులను, పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కృత్రిమ రంగులు ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, అవి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారని, వీరికి సంబంధిత ఇతర శాఖల అధికారులు అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, సీసీ వెంకటేష్, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామాలయంలో హనుమాన్ స్వాములకు అన్నప్రసాద వితరణ



ములుగు ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్బిఐ రహదారిలో ఉన్న శ్రీ రామాలయంలో హనుమాన్ స్వాములకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దొంతి రెడ్డి కవిత-శ్రీనివాస్ రెడ్డి దంపతులు అన్నదాతలుగా నిలిచారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తమండలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయంలో 41 రోజులపాటు భక్తిశ్రద్ధలతో శ్రీరాముని కృప చే నిరంతర అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని, ఆలయ అధ్యక్షుడు దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి సహకారంతో ఈ సేవా కార్యక్రమం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తమండలి సభ్యులు పేరబోయిన శ్రీధర్, బాణాల రాజకుమార్, ఆవుల ప్రశాంత్ రెడ్డి, అరిగెల రవీందర్, ఒజ్జల కుమార్ తదితర భక్తమండలి పాల్గొన్నారు.

## యువత ఫోన్లో కాకుండా మైదానంలో గడపాలి..
### ప్రభుత్వాలకు ధీటుగా క్రికెట్ మైదానాన్ని నెలకొల్పడం అభినందనీయం.కేశాపూర్‌లో గ్రౌండ్‌ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ ఏప్రిల్06 ( విజన్ ఆంధ్ర ): యువత తమ సమయాన్ని ఫోన్లో కాకుండా మైదానంలో గడపాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు. కేశాపూర్ లో వైద్యులు అభినవ్, కిరణ్ కుమార్, చైతన్య కుమార్, ప్రశాంత్ రెడ్డి లు ఏర్పాటు చేసిన రాకెట్స్ క్రికెట్ గ్రౌండ్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కేవలం వైద్యమే కాకుండా యువత కోసం క్రికెట్ మైదానాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. అయితే ఆశించిన స్థాయిలో సౌకర్యాలు లేకవడం క్రీడాకారులకు శాపంగా మారిందనన్నారు. జిల్లాలో ఎటువంటి సౌకర్యాలు లేకున్నా అంతర్జాతీయ స్థాయిలో ఆయా క్రీడా అంశాల్లో రాణిస్తున్న క్రీడాకారులు ఎందరో ఉన్నారన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ...జిల్లాలో మాత్రం స్టేడియం లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే తాను స్టేడియం విషయం అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని గుర్తు చేశారు. అలాగే యువత డ్రగ్స్, మద్యం వైపు కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలన్నారు. అలాగే అన్ని పార్టీల నాయకులు కలిసి కట్టుగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్, నగర మేయర్ ఉమారాణి, డీసీ పీ బస్వారెడ్డి, కేశాపూర్ సర్పంచ్ గంగాధర్, డాక్టర్ మోతీలాల్, బీజేపీ కార్పొరేటర్ లు మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి తదితరులు పాల్గొన్నారు.

## బంజరుపల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్ విరాళం ఇచ్చిన పురం సురేష్



ములుగు ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు మండల బంజరుపల్లి గ్రామంలో తన తండ్రి స్వర్గీయ పురం సంజీవరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సంస్మరణ సమావేశంలో మంత్రి తనయుడు ధనసరి సూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజరుపల్లి ప్రాథమిక పాఠశాలకు పురం సురేష్ ప్రొజెక్టర్ ను బహుమానంగా ఇవ్వగా ధనసరి సూర్య హాజరై మాట్లాడుతూ పురం కుటుంబీకులు గతంలో ఇట్టి ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇవ్వడాన్ని గ్రామస్థులు గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు వారి వారసులు అయిన పురం సురేష్ తన తండ్రి ఆశయాలకనుగుణంగా వారి దాతృత్వ గుణమును కొనసాగిస్తూ గ్రామంలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి భవిష్యత్తు దృష్ట్యా మరోసారి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కంచం రఘు ,ఉపసర్పంచ్ దాసరి గంగయ్య , వార్డు సభ్యులు తప్పట్ల గణపతి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్రిపల్లి శ్రీలత , ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ ,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొని పురం సురేష్ ను శాలువాతో సన్మానించారు.

## ప్రజావాణి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 6 (విజన్ ఆంధ్ర): ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిష్కరిస్తే ప్రజలు చిన్న చిన్న సమస్యలకే ఇక్కడి వరకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఆయా శాఖల అధికారులు క్రమం తప్పకుండా తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకుని తమ శాఖల పరిధిలో వచ్చిన ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, ఎయిడ్స్, యోగా, తదితర అంశాలపై వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవకుండా అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు అవగాహన కలిగిస్తూ, అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. తహసిల్దార్ లు, ఎంపీడీవోలు ఇతర ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ కొన్ని శాఖల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం సరికాదన్నారు. సెన్సస్ పై ఆయా మండలాల సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సహకరించాలన్నారు.

## హిందూ సమ్మేళనంలో హోమ పూజ నిమిత్తం నవధాన్య మిళితం



ములుగు ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఏప్రిల్ 18 రోజున ములుగులో భారీ స్థాయిలో నిర్వహించబోయే విరాట్ హిందూ సమ్మేళనం నకు గాను ములుగు శ్రీ క్షేత్రం ఆలయం నందు నవధాన్యముల ప్యాకెట్ల తయారీని ప్రారంభించి ఈ నవధాన్యము పొట్లములను 10,000 వరకు తయారుచేసి ప్రతి గడపకు మహిళల చే పంపిణీ చేస్తారు. ఈ నవధాన్యములను ఏప్రిల్ 18న నిర్వహించబోయే హిందూ సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ కమలనంద భారతి స్వామి వారిచే నిర్వహించబోయే హోమం పూజలో వీటిని వినియోగిస్తారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సభ అధ్యక్షులు గండ్రకోట కుమార్, దిడ్డి రాజ్ కుమార్, నవధాన్యాల తయారీలో పాల్గొన్న సోదరీమణులు ఎలుక తుర్తి విజయ, నవ్య, శంకేసి పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరు నాగరం ఐటీడీఏలో గిరివాణి, ప్రజావాణి

**గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60.**
**ప్రజావాణి కార్యక్రమానికి 32.**
**జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్.**






ములుగు ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం: ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్‌కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను విన్న కలెక్టర్ పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపించి పరిష్కార మార్గం చూపించాలనీ అధికారులను ఆదేశించారు . అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60, ప్రజావాణి కార్యక్రమానికి 32 ,ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో పర్యటించనున్న డిజిపి శశిధర్ రెడ్డి

ములుగు ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంగళవారం నూగురు వెంకటాపురం మండలం ములుగు జిల్లాలో డీజీపీ శశిధర్ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్లో ఉదయం 11 గంటలకు ఏరియల్ సర్వే చేసి రాష్ట్ర పోలీసులు చేపట్టిన "అరైవ్- అలైవ్"కార్యక్రమంలో పాల్గొని అనంతరం కర్రెగుటలో ఏర్పాటుచేసిన పోలీస్ బేస్ క్యాంపులను సందర్శిస్తారు ఆయనతోపాటు వివిధ పోలీసు ఉన్నతాధికారులు పాల్గొంటారు.

## ఆర్ బి ఎస్ కే వైద్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యంపై సూచనలు



ములుగు ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): సోమవారం ఆర్ బి ఎస్ కే వైద్య బృందం డాక్టర్ బి.నరహరి ఆధ్వర్యంలో (ఏటూరునాగరం )ఆకుల వారి ఘనపురంలోని ఏ హెచ్ ఎస్ బాయ్స్, గర్ల్స్ అతిథి గృహ సందర్శనలో భాగంగా (కిచెన్) వంటశాలలను పరిశీలించి విద్యార్థులు శుభ్రంగా చేతులు కడుక్కొని పరిశుభ్రమైన వేడి వేడి వంటకాలు భుజించాలని, ఐస్ క్రీముల వంటి వాటికి దూరంగా ఉండాలని, పప్పు పదార్థాలు, ఉడికించిన గ్రుడ్లు తినాలని, వీలైనంతవరకు బయటి వంటకాలు నిషేధించాలని సమయానుకూలంగా తింటూ ఆరోగ్యంగా ఉండుటకు మంచి నిద్ర, ఎక్సర్సైజ్ వంటి యోగ చేయాలని విద్యార్థులకు సూచించారు.

# ఆరోగ్య శ్రీ అప్రూవల్ పేరుతో అత్యవసర సేవలు ఆపొద్దు
# వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎం సి హెచ్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గత ఏడాది కాలంలో ఆయా ఆసుపత్రుల్లో నమోదైన ఓపీడీ, ఐపీడీ, రెఫర్ కేసుల వివరాలను ఆరా తీశారు. దీనిపై సూపరింటెండెంట్ స్పందిస్తూ జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు మొత్తం 3.65 లక్షల ఓపీడీ నమోదు కాగా, 33 వేల ఐపీడీ నమోదైనట్లు తెలిపారు. నెలకి సగటున 90 నుంచి 150 కేసులను మహబూబ్నగర్ కు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. హై రిస్క్ ఉన్న కేసులను సిస్టం లో ఎంట్రీ చేసిన తర్వాత సమాచారం అందించి రిఫర్ చేయాల్సి వస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ జిల్లాలోని ఆసుపత్రికి వచ్చే రోగులను, లేదా అత్యవసర కేసులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయకుండా ఉండేందుకు ఇక్కడ కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకోసం ఏమేం అవసరం ఉన్నాయో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. వైద్యుల నివేదిక ప్రకారం ఆస్పత్రులకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఐసీయూ ఏర్పాటు చేయడానికి ఏమేం సౌకర్యాలు ఉండాలని ప్రశ్నించారు. ఆయా సౌకర్యాలకు సంబంధించి వైద్యశాఖ అధికారులు నివేదిక అందించి ఐసీయూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. జీజీహెచ్, ఎం సి హెచ్ లలో కనీస మౌలిక వసతులకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉంటే వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పెబ్బేర్ లో ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖిల్లా గణపురం మండలం లోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించడంపై ఎమ్మెల్యే అధికారులకు తగు సూచనలు చేశారు. నైట్ టైం ఆస్పత్రుల్లో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇక వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య మెరుగ్గా ఉందని, అదేవిధంగా చిన్నపిల్లల వైద్యం, కంటి చికిత్స సంబంధించిన విభాగాల్లో వనపర్తి వైద్యశాఖ పనితీరు బాగుందని ఎమ్మెల్యే అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ జీజీహెచ్, ఎం సి హెచ్ కు సంబంధించి ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై సంబంధిత విభాగాల హెచ్వోడీలు అందరూ కలిసి నివేదిక రూపొందించి సమర్పించాలని తద్వారా వాటిని ఏర్పాటు చేసేందుకు ముందుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటుగా ఆసుపత్రుల్లో ఆయా విభాగాల్లో సిబ్బంది కొరత ఉందని అధికారులు ప్రస్తావించగా ఔట్సోర్సింగ్ లో ఉన్నవారిలో సర్దుబాటు చేయాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన వైద్య సామాగ్రిని చక్కగా వినియోగిం చుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులను కూడా ఆహ్వాని ఆయా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ అరుణ కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఆర్ఎంవో రెడ్డి కుమారి, ఐఎంఏ ప్రెసిడెంట్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



లింగాల గణపురం ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గాదెపాక విష్ణుకుమార్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యం లో, చలివేంద్రం ప్రారంభిం చడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్, జహంగీర్, వార్డు సభ్యులు శ్రీకాంత్,సతీష్, రాజేష్ , గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఖమ్మం , ఏప్రిల్ 6 ( విజన్ ఆంధ్ర ): జిల్లా కేంద్రం లో గల మధిర నియోజకవర్గం పరిధిలోని ఎరుపాలెం మండలం మీన వోలు గ్రామంలో ఆదివారం ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి మొత్తం 60 క్రికెట్ టీంలు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నున్నాయి. మీనవోలు గ్రామంలోని పిల్లి బోసు గ్రౌండ్ లో ఈ క్రికెట్ గవర్నమెంట్ ఘనంగా ప్రారంభం కాగా తొలి రోజు మూడు క్రికెట్ టీమ్ ల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈరోజు వలె ప్రతి రోజు మూడు టీములు మధ్య పోటీలు జరుగుతుంటాయి. తొలి రోజు జరిగిన టోర్నమెంట్ లో ఎరు పాలెం మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం క్రికెట్ టీం , మధిర మండలంలోని ఇల్లూరు టీమ్ మధ్య పోటీ జరగగా బుచ్చిరెడ్డిపాలెం గెలిచింది. . మీనవోలు టీం ఖమ్మం ఈగల్ టీం మధ్య పోటీ జరగగా ఖమ్మం ఈగల్ టీం విజేతగా నిలిచింది. మధిర కు చెందిన బిస్మిల్లా క్లబ్ టీమ్, సన క్రికెట్ క్లబ్ మధ్య జరిగిన పోటీలో జరిగిన పోటీలో సన విజయం సాధించింది. ఆఖరి మూడవ మ్యాచ్ గంపలగూడెం , మధిర ముస్లిం కాలనీ క్రికెట్ టీం ల మధ్య జరిగిన పోటీలో ముస్లిం కాలనీ గెలుపొందింది. ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇ షా తీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ .హుస్సేన్ సాహెబ్ లు ఈ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించగా కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల ముస్లిం ఐక్య సంఘం నాయకులు , పలువురు గ్రామ పెద్దలు , పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అల్వాల గ్రామంలో గల సాంఘిక సంక్షేమ బాలుర మరియు జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 06 ఏప్రిల్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలమిరుదొడ్డిమండలం ఏపీలోని అల్వాల్ గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పక్రియను క్షేత్రస్థాయిలోపరిశీలించారు.ఆహార పదార్థాలను పరిశీలించారు. కూరల నాణ్యతమెరుగుపరచాలని కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వండిన ప్రతి వంటకం రుచికరంగా ఉండి విద్యార్థులకు కడుపునిండా తినే విధంగా ఆహారం వండాలని వార్డెన్ కు సూచించారు. ఇదివరకు పర్యవేక్షణలో వంట గది పరిసరాలు అపరిశు భ్రంగా ఉందని ఇప్పుడు కొంచెం బెటర్ కానీ విద్యార్థులకు భోజనం చేయగానే వెంటవెంటనే క్లీన్ చేసుకోవాలని ఆదేశించారు. రోజు విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు అందించాలని భోజనం వసతి చదువు విషయంలో రాజిపడవద్దనివిద్యార్థులకు ఎలాంటిలోటుపాట్లుకలగకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.

## ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో సి సి రోడ్డు ప్రారంభం



లింగాల గణపురం ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర):జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని నెల్లుట్ల లో స్టేషన్ ఘన్పూర్ అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహారి ఆధ్వర్యంలో గుడి వంశీధర్ రెడ్డి ఆశీస్సులతో ఎన్ ఆర్ జి ఎన్ 16 లక్షల రూపాయలు నిధులతో సీసీ రోడ్డు సర్పంచ్ నర్సింగ రామకృష్ణ శంకుస్థాపన చేసినన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డ్ మెంబర్స్ వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్,నల్ల అజయ్, గొరిగే సాయిలు, విలేజ్ డెవలప్మెంట్ చైర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ గుర్రం బాలరాజ్ గౌడ్, డిజిటల్ యాక్సిస్ కమిటీ చైర్మన కుర్రేముల రమేష్,వీధి దీపాల చైర్మన్ శివరాత్రి ఎల్లయ్య బూత్ అధ్యక్షులు మారబోయిన ఉప్పలయ్య, నర్సింగ రమేష్,నాయకులు దూసరి గణపతి గౌడ్,కొయ్యడ రామచేంద్రం, చిట్ల తిరుమల రెడ్డి,గొరిగే మధు, జిగురు ఉపేందర్,ఎడ్ల జన్ పాలొగొన్నారు

## జూలూరుపాడు పీహెచ్సీపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ




కొత్తగూడెం బ్యూరో జూలూరుపాడు ఏప్రిల్ 07(విజన్ ఆంధ్ర): జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు, వివిధ విభాగాల పనితీరు, అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఇన్పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.
ఔట్పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన సమయంలో ఒక వృద్ధుడు తనకు ఎవరూ లేరని, ప్రమాదంలో కాలు కోల్పోయినట్లు తెలియజేస్తూ సహాయం కోరగా, కలెక్టర్ వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను ఆ వృద్ధుడి వివరాలు సేకరించి, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇన్పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రత దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ వేగవంతం చేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఆలస్యానికి గల కారణాలను తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఔషధ నిల్వ గదిని పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్లోని వివరాలు మరియు వాస్తవ నిల్వలను సరిపోల్చి చూశారు. ఔషధాలు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, బహిరంగ మార్కెట్లో విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని హెచ్చరించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసిన కలెక్టర్, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు, బాధ్యతలు, సమయపాలనపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే ముఖ్య కేంద్రాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు సమయానుకూలంగా సేవలు అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని, అవసరమైన మందులు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో వడదెబ్బలు, నీరసం వంటి సమస్యలు అధికమయ్యే అవకాశం ఉన్నందున ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర): సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజనను జిల్లాలో అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం ద్వారా ఇళ్ల పైభాగంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని, స్వయం విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు దోహదపడటంతో పాటు కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు . అదనంగా, వినియోగించని విద్యుత్ను గ్రిడ్కు అనుసంధానం చేసి తిరిగి ఆదాయం పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒక కోటి కుటుంబాలకు ప్రతి నెల 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ఈ పథకం లక్ష్యమని వెల్లడించారు సబ్సిడీ వివరాలను తెలియజేస్తూ, 2 కిలోవాట్ వరకు ప్రతి కిలోవాట్కు రూ. 30,000, 3 కిలోవాట్ మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యంపై అదనంగా రూ. 18,000 సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు. పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, విద్యుత్ బిల్, బ్యాంక్ పాస్బుక్, ఫోటో అవసరమని తెలిపారు. అర్హులైన వినియోగదారులు అధికారిక వెబ్సైట్ జూఎంబతీఋుస్త్రఘ్రుతీ.స్త్రశీఒ.ఱఅ లో నమోదు చేసుకుని రాష్ట్రం, విద్యుత్ పంపిణీ సంస్థ, కస్టమర్ నంబర్ తదితర వివరాలను నమోదు చేసి ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, టీజీఎన్పీడీసీఎల్ ఎస్సీ జి. మహేందర్, టీజీఆర్ఈడీసీఓ జిల్లా మేనేజర్ పి. అజయ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు పునఃసమీక్షించాలి
### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




బోడుప్పల్,ఏప్రిల్ 06(విజన్ ఆంధ్ర) : ఫీజు బకాయిల విషయంలో ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పేద విద్యార్థులకు అన్యాయం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ తీర్పును తక్షణమే పునఃసమీక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం ఉప్పల్ డిపోలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేస్తామని చెప్పి విద్యార్థులను ప్రైవేట్ కళాశాలలో చేర్పించి, అనంతరం బకాయిలు చెల్లించకపోవడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. అలాంటి పరిస్థితిలో ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, విద్యార్థులపై ఫీజు భారాన్ని మోపేలా తీర్పు రావడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్పై ఆధారపడి ఉన్నారని, ప్రస్తుతం బకాయిల కారణంగా ప్రైవేట్ విద్యాసంస్థలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ఇది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారిందన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిన్నబాబు,కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్, శ్రీహరి, భరత్, వంశీ, శ్రీశైలం, బద్రి, సాయి గోపినాథ్, వెంకట్, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : సోమవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ దీపక్ తివారి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను కుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమములో ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఏప్రిల్ -06 ( విజన్ ఆంధ్ర ): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన కే. నరేందర్ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58 ప్రకారం ఎస్సీ కాలనీ లో ఇండ్ల స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నానని, స్థలం పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. దేవిశ్రీ, సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 548 లో తమ అత్తమామకు భూమి ఉందని, అత్తమామల మరణాంతరం తన భర్త కూడా మరణించారని, ఆ భూమి జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, తమ భర్తకు రావలసిన నష్టపరిహారం తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ జి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం బద్రుతండ, ఒంటి గుడిసె గ్రామ ప్రజలు గ్రామ పరిధిలో గుట్టల నుండి అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూగర్భ శాఖ సహాయ సంచాలకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తులకి ఇంకా గడువు ఉన్నది!
### తొందర పాటుతో తప్పులు చేయొద్దు!
### టీయూ డబ్ల్యూ జే జిల్లా నేతలు

అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తుల కు సంబంధించి సోమవారం వరకే గడువు అనేది పూర్తిగా అవాస్తవం అని టీ యు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అసిఫ్ పేర్కొన్నారు. ఇంకా జిల్లా స్థాయిలో అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు కాలేదని వారన్నారు. ఈ కమిటీ ఏర్పాటు కావడానికి సమయం పడుతుందని అన్నారు. కమిటీ ఏర్పాటు అయిన తర్వాత సమావేశం జరగడానికి మరో రెండు మూడు రోజులు పడుతుంది అని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో కూడా కమిటీ సమావేశం జరిగి, కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. అర్హులైన జర్నలిస్టు మిత్రులందరికీ కార్డులు వచ్చే విధంగా కొన్ని గైడ్ లైన్స్ రాబోతున్నాయని చెప్పారు. ఈ కారణంగా దరఖాస్తు చేసుకునే గడువు ఇంకా ఉన్నదని స్పష్టం చేశారు. జర్నలిస్టు మిత్రులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. అందరూ ఒకటే సారి దరఖాస్తు చేస్తున్నం దున,సర్వర్ లో కూడా సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఈ తొందర పాటు లో తప్పులు దొర్లే అవకాశం ఉన్నదని వారు అన్నారు. తప్పులు దొర్లితే దరఖాస్తులు తిరస్కరణకు గురవుతాయని పేర్కొన్నారు. గడువు ఇంకా ఉన్నందున ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని వారు సూచించారు. రెండు సంవత్సరాల తర్వాత కొత్త కార్డులు వస్తున్నాయని, అర్హులందరికీ అక్రెడిటేషన్ కార్డు రావాలని యూనియన్ నేతలు ఆకాంక్షించారు.

## కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

ఖమ్మం ఏప్రిల్ 6 ( విజన్ ఆంధ్ర ): ఎస్ ఆర్ ఎన్ బి జి ఎన్ ఆర్ కళాశాల రసాయన శాస్త్ర విభాగపు విద్యార్థులు సోమవారం నాడు బారుగూడెం లో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్లాంట్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను క్షేత్రస్థాయి పర్యటన చేశారని, కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తె లిపారు. బీఎస్సీ , ఎంఎస్సీ రసాయన శాస్త్ర విద్యార్థులు అధ్యాపకులతో కలిసి ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రక్రియను వివిధ విభాగాలలో జరిపే అంశాలను ,పరిశ్రమ నిర్వాహకులు వివరించారని తెలిపారు . ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి జి. వీరన్న, పి రామచంద్రరావు డాక్టర్ మౌలానా కరీం డాక్టర్ ఎస్ ఉద యలక్ష్మి ఆర్ సుజిత్ రెడ్డి డాక్టర్ సిహెచ్ సుధాకర్ సలీం పాషా, విద్యార్థులు పాల్గొన్నారని వెల్లడించారు.

# పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

ఖమ్మం, ఏప్రిల్ -06 ( విజన్ ఆంధ్ర ):పాలన ద్వారా ప్రజలకు పారదర్శకంగా లబ్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిపాలన అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివిధ ప్రభుత్వ శాఖల్లో నమోదు అవుతున్న సిబ్బంది హాజరును పరిశీలించి, తక్కువ సిబ్బంది హాజరు నమోదు ఉన్న ప్రభుత్వ శాఖల అధికారులు కారణాలతో కూడిన వివరణ సమర్పించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ భూ భారతి దరఖాస్తులు, భూ సేకరణ, అటవీ, రెవెన్యూ శాఖ భూ వివాదాల పరిష్కారం వంటి పలు అంశాలపై గురువారం రెవెన్యూ శాఖ, ఇతర సంబంధిత అధికారులతో రివ్యూ ఉంటుందని, అధికారులు సంపూర్ణ సమాచారంతో సమావేశానికి హాజరవ్వాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎర్రుపాలెం మండలం రాజులపాలెంలో మహిళా సంఘాల ద్వారా చేపట్టిన సౌర విద్యుత్ ప్లాంట్ చివరి దశకు చేరుకుందని, చిన్న కోరుకోండిలో పనులు ఆలస్యం అవుతున్నాయని, ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల పట్ల ప్రతి శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో



చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్త్ వీక్ సంబంధించి నిర్దేశించిన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని పంచాయతీ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో మాతృ, శిశు మరణాలు సున్నాకు తగ్గించడమే లక్ష్యంగా మిషన్ జీరో పేరుతో కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీగా హై రిస్క్ గర్భిణీ కేసులు గుర్తించి అవసరమైన వైద్య చికిత్స ముందు నుంచే అందించాలని అన్నారు.

# బాబు జగ్జీవన్ జయంతి వేడుకల్లోపాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 6:సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజీఆర్ చౌరస్తా వద్ద డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరై, దళిత సంఘాల నాయకులతోకలిసి బీజీఆర్ చౌరస్ వద్దగల డా: బాబు జగ్జీవన్రామ్విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ లు దళితసంఘ నేతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ప్రారంభిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం విశిష్ట సేవలు అందించి, సామాజికన్యాయసాధనకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఒక నాయకుడు ఉన్నత స్థాయికి ఎదగాలంటే అనేక సవాళ్లను ఎదుర్కొని, సమస్యలను అధిగమించే ధైర్యం అవసరమని పేర్కొన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర ప్రభుత్వం లో అనేక శాఖలకు మంత్రిగా పనిచేయడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా కూడా సమర్థవంతమైన సేవలను దేశానికి అందించారని అన్నారు. మహనీయుల ఆశయాలు, కృషిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే డా. బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత నాయకుడని, మహిళల సాధికారత, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసినసేవలుచిరస్మరణీయమని చెప్పారు. అందరికీ అవకాశాలను కల్పించే దిశగా మనకోసంరిజర్వేషన్ విధానాన్ని అమలు చేసిన ఘనత డా. అంబేద్కర్ గారిదేనని అన్రప్రభుత్వ పాఠశాలల్లో



విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, షెడ్యూల్డ్ కులాలకు అవసరమైన నిధుల కేటాయింపుకు సంబంధించిన పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారఇదిలా ఉండగా, బీజీఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి హమీద్ వివిధ సంఘాల నాయకులు బొమ్మల యాదగిరి, నాయకులు బైరి రాజేశం, ఎర్రమహేందర్, లింగంపల్లి శ్రీనివాస్, బయ్యారం ఇస్తారి, పరుశరాములు, డి. శంకర్, భీమసేన, ఎల్లేష్, రామస్వామి, చుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులకు ఉన్నత విద్యకు ప్రోత్సాహం..
## అంబేద్కర్ జయంతి నాడు ప్రతిభా పురస్కారాల




సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: షెడ్యూల్డ్ కులాలలోని విద్యార్థిని విద్యార్థులను ఉన్నత చదువులు చదివేల ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములు తో కలిసి మాట్లాడారు. షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థిని విద్యార్థులై పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ ఆపై తరగతులు చదువుతున్నవిద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలుఅందిస్తామని, ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రం, భారత రాజ్యాంగ పుస్తకం విద్యార్థులకు ఇవ్వడంతో పాటు వారి కళ్యాణులకు సన్మానం చేస్తామని తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అన్ని వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు 10 తేదీలోపు సొసైటీ సభ్యులను సంప్రదించాలని లేదా 9440494886, 9553681116, 9948653448 నంబర్లకు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు పంపాలని సూచించారు. మంత్రి హరీష్ రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చేకూర్చిన నగదును ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఈ కార్యక్రమంనిజర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు నారాయణ, రామస్వామి, చంద్ర మోహన్, కనక మల్లయ్య, బిక్షపతి, సత్యనారాయణ లక్ష్మన్, సురేందర్, సాయి ప్రేమ్ , నరేష్ పలువురు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత
## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, ఏప్రిల్06(విజన్ ఆంధ్ర): జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (286) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. గిర్నిగడ్డ, జనగామ ప్రాంతానికిచెందిన దైదా స్వప్న పురాతన ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నది కావున నాకు ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేశారు. గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ, లింగాల గణపురం మండలం, జనగామ జిల్లా గ్రామ రైతులు ఈ సీజన్లో కూడా పి ఏ సీఎస్ కళ్లెం ద్వారానే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించగా, ఆ గ్రామంలో పిఎసిఎస్ కళ్లెం వారి ద్వారా అనుమతినిచ్చి కొనుగోలు కేంద్రం



ప్రారంభించగలరని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. జీడికల్ గ్రామం లింగాల గణపురం మండలం జనగామ జిల్లా న్యూ వాసి కొండ బోయిన శోభ భర్త దశరథ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నాను నాకు, ఏలాంటి భూములు లేవు ప్రస్తుతం నేను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాను, కావున దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ విన్నవించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోన్ , ఆర్డీఓ (స్టేషన్గన్పూర్) వెంకన్న, డీఆర్డీఓ వసంత, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 46వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్ మంచాల నవీన శ్రీనివాస్ గౌడ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల కొండపాక మండలంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొండపాక మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ వద్ద బీజేపీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలకు నిధులను సమకూర్చడంలో గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అన్ని సంక్షేమకార్యక్రమాలకి (రోడ్స్, డ్రైనేజీస్, ఉపాధి హామీ పథకాలు మొదలగునవి ) నిధులు కేంద్రంనుండేవస్తున్నాయని, దేశ సంక్షేమం తో పాటుగా చిన్నచిన్న గ్రామాలలో రోడ్లు మురికి కాలువలు వివిధ అభివృద్ధి పథకాల పేరిట గ్రామాలలో నిధులు ఇవ్వడం వలన గ్రామాలలో ఉండే ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుంది కావున ప్రజల కోసం నిరంతరం పాటుపడే బీజేపీ పార్టీ లొ సభ్యునిగా ఉండడం గర్వంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ ముఖ్య అతిథిగా కొండపాక గ్రామ సర్పంచ్ మంచాల నవీన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు ఇవ్వడం ద్వారా మన గ్రామ పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం అభివృద్ధి పేరుట అభివృద్ధి కోసం ప్రధానమంత్రిమోడీ అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తున్నారని మనందరం సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని వారు సూచించారు మండల కేంద్రమైన కొండపాకలో ప్రస్తుతానికి మేము అధికారం చేపట్టిన అప్పటినుండి గ్రామంలో పాడైన బోర్లను మరియు డ్రైనేజీ మురికి కాలువలను విద్యుత్తు సమస్యలను తీర్చడం జరిగింది ఇంకా కూడా గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా తీరుస్తానని ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు బర్రె కిషన్ గారు, మండల జనరల్ సెక్రటరీ తుప్పుడు స్వామి గ మండల ఉపాధ్యక్షులు నల్ల మల్లేశం, బుడిగె బాలకృష్ణ గౌడ్, చెన్న హరికృష్ణ, బుద్ది ప్రశాంత్ యాదవ్, చొప్పరి రమేష్, కొండపాక 12వ వార్డ్ సభ్యులు వేముల కనకరాజు మండల బిజెపి సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధితో గ్రామాలు ముందుకు: పూజల హరికృష్ణ



సిద్దిపేట,విజన్ ఆంధ్ర , ఏప్రిల్ 6: నారాయణరావుపేట మండలం మాటిండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉప సర్పంచ్ పర్శరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. మండలంలో పలు కాలువల పనులు ఇంకా పెండింగ్‌లో ఉండడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని త్వరలో పూర్తి చేయించేందుకు కృషి చేస్తానన్నారు. మాటిండ్ల గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ వీధి దీపాలు, బోర్‌వెల్లు వంటి అభివృద్ధి పనులను త్వరలో చేపడతామని తెలిపారు. డిసిసీ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ మాట్లాడుతూ, పూజల హరికృష్ణ కృషితో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాసర దేవాలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 06,(విజన్ ఆంధ్రా); నిర్మల్ జిల్లాలోని బాసరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం పర్యటించి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 225 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న సమగ్ర అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌కు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా బాసరకు చేరుకోగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ & ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు (జిల్లా ఇన్చార్జి మంత్రి), దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎస్పీ జానకి షర్మిల తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. దేవాలయ సమీపంలో రూ. 225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి, అదనంగా రూ. 200 కోట్లతో ముధోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కూడా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఇందులోని అంశాలను కలెక్టర్ వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులకు నిర్మల్‌కు ప్రసిద్ధిగాంచిన కొయ్య బొమ్మలు, పెయింటింగ్స్‌ను జ్ఞాపికలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, బైంసా మున్సిపల్ చైర్మన్లు అప్పాల కావ్య, దత్తాత్రి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల వద్ద ప్రభుత్వ ఉద్యోగులు కనిపిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ హెచ్చరిక
## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టీకరణ



పాల్వంచ, ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర ): పాల్వంచ మండలంలోని కిన్నెరసాని గిరిజన ఆశ్రమ పాఠశాల, గిరిజన స్పోర్ట్స్ స్కూల్ పరిసరాల్లో రాత్రి సమయాల్లో పోలీసు పెట్రోలింగ్ పెంచాలని కోరుతూ గిరిజన స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ చందు మరియు ఉపాధ్యాయ బృందం స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)కు సోమవారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా రాత్రి వేళల్లో నిరంతర గస్తీ అవసరమని వారు విన్నవించారు.

బెల్ట్ షాపుల వద్ద ప్రభుత్వ ఉద్యోగులా?

వినతిపత్రం స్వీకరించిన అనంతరం ఎస్ఐ స్పందిస్తూ పలు ఆసక్తికరమైన మరియు ఘాటైన వ్యాఖ్యలు చేశారు: విధుల్లో ఉండాల్సిన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు తమ పనివేళల తర్వాత లేదా విధి నిర్వహణ సమయంలో బెల్ట్ షాపుల వద్ద కనిపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్ఐ అసహనం వ్యక్తం చేశారు. రాత్రిపూట విద్యార్థులకు స్టడీ అవర్స్ ముగిసిన తర్వాత రాజాపురం సెంటర్ లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో మందు దుకాణాల వద్ద ఏ ప్రభుత్వ ఉద్యోగి కనిపించినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. అటువంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎస్ఐ వ్యాఖ్యల నేపథ్యంలో, కిన్నెరసాని పరిసరాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని బాధ్యతాయుతమైన వర్గాలు కోరుతున్నాయి. విధులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం లేదా బహిరంగంగా మద్యపాన కేంద్రాల వద్ద కనిపించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ చందుతో పాటు పలువురు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధి పనుల కొరకు సీఎం కు వినతి పత్రం సమర్పించిన... మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల కొరకు...ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమానికి వచ్చిన... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రిప్రజెంట్ చేసిన అదిలాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష.



# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

## అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం
## సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

హైదరాబాద్, ఏప్రిల్ 6(విజన్ ఆంధ్ర ) : జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూటినీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె కోరారు.

# ఆరోగ్యమైన జీవన విధానాన్ని పాటిస్తే దీర్ఘాయు పొందవచ్చు : జిల్లా కలెక్టర్ సూచన



సిద్దిపేట,జిల్లా ప్రతినిధి 06 ఏప్రిల్ : ఆరోగ్యవంతమైన జీవని విధానంను పాటించడం ద్వారా దీర్ఘాయువును పొందవచ్చని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నేటి నుండి వారం రోజుల పాటు నిర్వహించనున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే కార్యక్రమం నిర్వహించి ఈట్ రైట్ అనే నినాదంతో ఆరోగ్యవంతమైన ఆహారం తినడంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను సందర్శించి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని రుచి చూశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా మార్చి మొదటి వారం పరిశుభ్రత, పచ్చదనంపై కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఏప్రిల్ 2 వ తేదీన గ్రామసభలు, మున్సిపల్ వార్డు సభలనిర్వహించడం జరిగిందని, మార్చి 16న మండల సభ, తర్వాత నియోజకవర్గం స్థాయి సభ, జిల్లా స్థాయి సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో వారం ఒక్కో థీమ్ తో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాన్లో భాగంగాఈ వారం ఆరోగ్యం అంశంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈరోజు ఫుడ్ సేఫ్టీ డే నిర్వహించి అవగాహన కల్పించాలనీ లక్ష్యమని తెలిపారు. ఆహారమే ఆరోగ్యం కాబట్టి అందరూ ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రాచీన కాలం నుండి భారతీయ వైద్య విధానంలో ఆయుర్వేదం ముఖ్య పాత్రను పోషించిందని ఇతర వైద్యవిధానంతో పాటు ఆయుర్వేద పద్ధతులను ఆలంబించాలనిఅన్నారు.ఆరోగ్యవంతమైన ఆహారం పై అందరికీ అవగాహ అవుసరం. వైద్యం కొరకు ఆయుష్ మెడిసిన్ ను కూడా ఉపయోగించాలని. మందులను కూడా ఇష్టం వచ్చినట్టు వాడరాదు. డాక్టర్లు చూసించినవే వాడాలని.వయస్సువారిగా ఆహారం మోతాదులో తినాలనీ. ప్రకృతికి దగ్గరగా మన ఆహార అలవాట్లు ఉండాలన్నారు. మన శరీరంలోనే వ్యాధులను ఎదుర్కొనే సహజత్వం ఉంటుందనీ, మన ప్రాంతంలో పండే సహజమైన తాజా పండ్లు,కూరగాయలు,ఆకుకూరలు తినాలని. మార్కెట్ నుండి తెచ్చిన పండ్లు, కూరగాయలను ఉప్పునీటితో కడుగాలని. జంక్ ఫుడ్స్ తినొద్దనీ సూచించారు. ఈ హెల్త్ విక్ లో అవగాహ పెంచుకొని, మితాహారం, పౌష్టికాహారం తీసుకోవాలనీ. యోగ, వ్యాయామం చేయాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ధన్ రాజ్ మాట్లడుతూ.. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం మూలంగా దేశవ్యాప్తంగా 50% మంది మహిళలు రక్తహీనతతోబాధపడుతున్నారని అన్నారు. ప్రతి మహిళ తప్పనిసరిగా హిమోగ్లోబిన్ టెస్ట్ చేసుకోవాలనీ, ఆరోగ్యవంతమైన ఆహారం భుజించాలని. ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలన్నారు. ప్రతి మంగళవారం ఆరోగ్యమహిలా ఆరోగ్యకేంద్రాలలో మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించే వైద్యపరీక్షలు చేయించుకొని అవసరమైన మందులనువాడాలన్నారు. డిస్ట్రిక్టుఫుడ్సేఫ్టీఅధికారిప్రవీణ్మాట్లాడుతూ..అధికంగా ఉప్పు, నూనె, చెక్కర తినడంవలనఊబకాయం,గుండెజబ్బులు, డయాబెటిస్ వ్యాధులు వస్తున్నాయని , జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండి సీజనల్ పండ్లు, కూరగాయలు తినాలని, ఏదైనా తినుబండారాలు తీసుకున్నప్పుడు వాటిపై ఎక్స్పైరీ డేటును చూడాలని అన్న జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ... నేటి కిషోరబాలికలే రేపటి మహిళలు కాబట్టి ఈ వయస్సులో మంచి ఆహారం తీసుకుంటే భవిష్యత్తులో తల్లులుగా బలంగా తయారవుతారని అన్నారు. చిన్నారులను, గర్భిణులను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించి పౌష్టికాహారం పొందేలా అందరూ చూడాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ .. మా కాలేజ్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులు ఆరోగ్యవంతమైన గురించితెలుసుకొనిఆరోగ్యవంతమైన ఆహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఎదగడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందనీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వైద్యారోగ్య శాఖకు కృతజ్ఞతలు తెలఈ సందర్భంగా ఈ ఈట్ రైట్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, వైద్య సిబ్బందికి బహుమతులను అందజేశారుఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎంబిబిఎస్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన "ప్రజావాణి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణ పథకాలు, ఉపాధి అంశాలపై 120 వినతులు అందాయన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై సమయపాలనతో చర్యలు తీసుకొని సమస్య లను పరిష్కరించాలని అన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ డి ఓ మంగీ లాల్, జడ్ పి సి ఇ ఓ సుధీర్,ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ట్రాన్స్జెండర్లకు రూ.75000/ - చెక్కుల పంపిణి



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 6( విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లాకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పునరావాస పథకం కింద 2 యూనిట్లను ట్రాన్స్జెండర్ లకు మంజూరు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రూ. 75000/- చెక్కులను ఇద్దరు ట్రాన్స్జెండర్ లకు పంపిణీ చేశారు .ప్రభుత్వం అందించే ఈ సహాయం తమకు ఎంతో బలం చేకూరిందని ట్రాన్స్జెండర్ వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఏ.ప్రమీల సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్ బ్బూ పాల్గొన్నారు.

# కరీంనగర్ లో కవల హత్య...... కన్నతండ్రితో సహా నలుగురు అరెస్ట్

## వివరాలు వెల్లడించిన కరీంనగర్ సిపి గౌస్ అలాం



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో సొంత బిడ్డలనే హత్య చేసిన ఘటన కరీంనగర్ జిల్లా సంచలనం గా మారింది. సోమవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో కరీంనగర్ సిపి గౌస్ అలాం, రూరల్ ఏసిపి విజయ్ కుమార్, సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై, పోలీస్ అధికారులతో మీడియా సమావేశం నిర్వహించి హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కరీంనగర్ సిపి మాట్లాడుతూ.... కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ కవల పిల్లలను బావిలో ముంచి చంపిన దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆస్తిపై మక్కువతో, ఆడపిల్లలనే వివక్షతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో వెల్లడైంది. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ నివాసి కచ్చు శ్రీశైలం (28), ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్గా పనిచేస్తున్నాడు. 2020లో మౌనికతో ఇతనికి వివాహం కాగా, 2022లో వీరికి కవల ఆడపిల్లలు (గీతంశి, గీతన్విక) జన్మించారు. అయితే మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు, ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదు. సుమారు 2 కోట్ల విలువైన ఆస్తి ఆడపిల్లల పెళ్లిళ్లకే సరిపోతుందని భావించిన శ్రీశైలం, తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య మరియు తమ్ముడు రాకేష్తో కలిసి పిల్లలను అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడు. ఏప్రిల్ 3న, పథకం ప్రకారం నిందితుడు శ్రీశైలం తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి, బలవంతంగా ఇద్దరు కుమార్తెలను మోటార్ సైకిల్పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి, నలుగురు నిందితులు ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, శ్రీశైలం ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. నీటిలో మునిగిపోతున్న గీతంశి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా, తనే బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి చంపేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, పిల్లలను కాపాడబోతున్నట్లుగా నటిస్తూ కేకలు వేశాడు. నిందితుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సి.ఐ. నిరంజన్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు గోపాల్పూర్లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఆదివారం (ఏప్రిల్ 5) మధ్యాహ్నం నిందితులను అదుపులోకి తీసుకోగా, వారు తమ నేరాన్ని అంగీకరించారు. కచ్చు శ్రీశైలం (తండ్రి),కచ్చు అశోక్ (తాత),కచ్చు లావణ్య (నానమ్మ),కచ్చు రాకేష్ (బాబాయ్) ని అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన గ్లామర్ మోటార్ సైకిల్ మరియు ఒక వివో మొబైల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను రిమాండ్కు తరలించడం జరిగిందని కరీంనగర్ సిపి గౌస్ అలాం పేర్కొన్నారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్, సి.ఐ. నిరంజన్ రెడ్డి మరియు సిబ్బందిని కరీంనగర్ సి.పి. గౌష్ ఆలం అభినందించారు.

## నకిరేకల్ పట్టణ మైనారిటీ అధ్యక్షులుగా ఎన్నికైన యం ఎ. మతీన్



నకిరేకల్ ఏప్రిల్ 5 (విజన్ ఆంధ్ర ): నకిరేకల్ పట్టణ మైనారిటీ సంఘం ప్రెసిడెంట్గా ఏం ఏ మతిన్ ఆది వారం ఎన్నుకోవడం జరిగింది. మతిన్ మాట్లాడుతూ ఎన్నుకున్న మైనా రిటీ సోదరులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇది నాకు ఒక గౌరవం మాత్రమే కాదుడ ఒక గొప్ప బాధ్యత కూడా. ఈ పదవి అంటే కేవలం హోదా కాదుడ మన సమాజం కోసం పని చేసే ఒక అవకాశం. మన మైనారిటీల సమస్యలు, మన అవసరాలు, మన హక్కులు ఇవన్నీ సాధించడా నికి నేను ఎల్లప్పుడూ ముందుండి పోరాడతాను. మనలో ఐక్యత ఉంటే మనకు ఎవ్వరూ అడ్డుకోలేరు. మన బలం మన ఐక్యతలోనే ఉంది. కాబట్టి, కులం, మతం, పార్టీ అనే తేడాలు లేకుండా అందరం ఒకటిగా ముందుకు సాగాలి. ప్రత్యేకంగా యువతకు నా విజ్ఞప్తి మీరు ముందుకు రావాలి. మన సమాజ అభివృద్ధికి మీ పాత్ర చాలా ముఖ్యమైనది. విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో మనం ముందంజలో ఉండాలి. నేను మీకు హామీ ఇస్తున్నాను. ప్రతి ఒక్కరి సమస్య వినబడుతుంది ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. మన సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. మన లక్ష్యం ఒక్కటే మైనారిటీల అభివృద్ధి మరియు గౌరవం. చివరిగా, మీ అందరి సహకారం లేకుండా నేను ఏమీ చేయలేను. కాబట్టి, మనమంతా కలిసి పనిచేసి మన సంఘాన్ని మరింత బలంగా మార్చుకుందాం.

## నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సహకారంతో ప్రెస్ క్లబ్ లో మధ్యాహ్న భోజన సదుపాయం...



నిజామాబాద్ ఏప్రిల్ 06:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జర్నలిస్టుల సౌకర్యార్థం నగరం లోని ప్రెస్ క్లబ్ లో మధ్యాహ్నం భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పంచ రెడ్డి శ్రీకాంత్, డాక్టర్ వాగ్మారే సుభాష్ తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో మధ్యాహ్న భోజనం ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తన ట్రస్టు శ్రీ ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా ట్రస్ట్ సహకారంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రతి జర్నలిస్టు వినియోగించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని కమిటీ వెల్లడించింది.

## ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ..



సూర్యాపేట ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నెల 11న నల్గొండలో నిర్వహించనున్న ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 11న నిర్వహించే ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ చేపట్టిన ఇన్నోవేషన్ పంచాయితీ కార్యక్రమం ఈ నెల 11న నల్గొండ ఐటి టవర్ లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమం అవిష్కర్తలకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు ఇన్నోవేషన్ పంచాయితీ ప్రత్యేక వేదికగా నిలుస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటు పై సందేహాలు ఉన్న రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణులతో సలహాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న అవిష్కర్తలకు వనరులు ఉండేలా స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు నిపుణులతో చర్చించవచ్చుని, వ్యాపారం సవాళ్ళను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని కావున జిల్లాల నుండి ఔత్సాహిక వ్యవస్థాపకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈవో శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణు మాధవరావు, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ సతీష్, ఈడియం అమిద్, స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రణయ్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక - కలెక్టర్




కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 6 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఆరోగ్య వారోత్సవాల్లో మొదటి రోజు కాలేజ్ ఆఫ్ డెయిరీ టెక్నాలజీ నుంచి ఇంధిరా గాంధీ స్టేడియం వరకు ఈట్ రైట్ వకాతాన్ నిర్వహించారు. ఈ వకాతాన్కు డిఎంహెచ్ఓ, కాలేజ్ ఆఫ్ డెయిరీ టెక్నాలజీ అసోసియేట్ డీన్, మెడికల్ అఫిసర్స్, ఎఫ్ఎస్డిఓ, ఎఫ్ఎస్ఓ, డెయిరీ టెక్నాలజీ కాలేజీ విద్యార్థులు, సిబ్బంది, అనేకమంది ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు హాజరయ్యారు. మధ్యాహ్న అంగన్వాడి టీచర్లకు, ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు, రెసిడెన్షియల్ హాస్టల్ వంటవాళ్లకు, స్ట్రీట్ ఫుడ్ వెండర్స్కు ఐడిఓసి హాలులో ఫోస్టాక్ ట్రైనర్ యశోద ఫోస్టాక్ శిక్షణ నిర్వహించారు. వారికి ఫోస్టాక్ సర్టిఫికెట్లు జారీ చేస్తారు. అంగన్వాడి టీచర్లకు, ఇతర ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు రిజిస్ట్రేషన్ మేళా కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్, డిఎంహెచ్ఓ, ఎఫ్ఎస్డిఓ, ఎఫ్ఎస్ఓ తదితరులు హాజరయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికిన.... ఐజీ, జిల్లా ఎస్పీ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 06, (విజన్ ఆంధ్ర) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా మర్యాద పూర్వకంగా పూల గుచ్చం అందజేసి స్వాగతం పలికిన మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## సిద్దిపేటలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్జీలు 216 వీటిని వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 6 ఏప్రిల్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ సమావేశ మందిరంలో నేడు నిర్వహించినప్రజావాణిదరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించిపరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె హేమావతి అధికారులను ఆదర్శించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ద్వారా వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. వాటిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా శాఖల జిల్లా అధికారులకు వాటి పరిష్కారం కోసం అందజేసి వారం రోజులలోగా సమస్యలుగా పరిష్కరించి నివేదికలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు. 216 దరఖాస్తులను వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందజేశార ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ఆయా శాఖలకు నిర్వహించిన వారాలలో చేయవలసినకార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.అంతకుముందు 5 నెలల క్రితం చనిపోయిన కోహెడ మండలం చెంచల్ చెరువు పల్లి ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ జె. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు శ్రీనిధి ద్వారా 1 లక్ష 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ఆర్టీసీ బస్ స్టేషన్ను సందర్శించిన తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ (TSRTC) మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి



పాల్వంచ ప్రతినిధి ఏప్రిల్ 6 ( విజన్ ఆంధ్ర): (IPS) ను మర్యాద పూర్వకంగా కలిసి పాల్వంచ బస్టాండ్ లోని పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు, ఫోరమ్ ఫర్ బెటర్ పాల్వంచ కు చెందిన పాటిబండ్ల అభినవ్, బస్టాండ్ లోని పలు సమస్యలపై సీఎండీ తో చర్చించిన కార్పొరేటర్లు అడుసుమిల్లి సాయిబాబా , వీసంశెట్టి విశ్వేశ్వరరావు, సింధు తపస్వి, దంతెబోయిన నరేష్, ధర్మసోత్ నరేష్ మరియు కొల్లి శ్రీనివాస్ రావు,తదితరులు. ఈ మేరకు ఎండీ . సానుకూలంగా స్పందిస్తూ పార్కింగ్ సమస్య అయినటువంటి ఫెన్సింగ్ తొలగించమని ఆదేశాలు ఇచ్చారు. మిగతా సమస్యలు త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డితో కలిసి పిప్రి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్






బజార్హత్నూర్ , ఏప్రిల్ 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో టీపీసీసీ ఊఅధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్తో కలిసి శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాల అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కూడా సుగుణక్క పాల్గొన్నారు. అంతక ముందు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు సుగుణక్క శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

## సీఎం చేతుల మీదుగా ఐ.ఎస్. ఓ .అవార్డు అందుకున్న నార్నూర్ సర్పంచ్ కావేరి

నార్నూర్,ఏప్రిల్ 06, (విజన్ ఆంధ్ర) ప్రతిష్టాత్మకమైన ఐ.ఎస్. ఓ. అవార్డును ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ కావేరి గజానంద్ నాయక్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో జరిపిన అభివృద్ధిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఐ.ఎస్. ఓ. అవార్డుకు నార్నూర్ గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం గర్వకారణమని సర్పంచ్ తెలిపారు. ఇదే స్పూర్తితో జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చుటకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అస్తవ్యస్థం..



సూర్యాపేట ఏప్రిల్ 06:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట పట్టణంలో చేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని,పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి బాలాజీ గ్రాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేయడం జరిగింది. పోలీసులు ధర్నా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి స్టేషన్ కి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిర్వహిస్తుండగా, ఆ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్స్ వారు, ఆరు నెలల్లో పూర్తి చేయాల్సిన పనులను నేటి వరకు పూర్తి చేయలేదని, పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మున్సిపల్ చైర్మన్, అధికార పార్టీ నాయకులు, పబ్లిక్ హెల్త్ డి.ఈ దృష్టి పెట్టి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి సంతోషిమాత, కోశాధికారి జయమ్మ, టి యుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు కర్ణాకర్, పార్టీ నాయకులు శేషగిరి, మోహన్,నారాయణ, బిక్షం, పిఓడబ్ల్యు జిల్లా నాయకులు పద్మ, లక్ష్మీ, పావని, అనసూయ, రేణుక, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బుధవారం దిశా సర్వసభ్య సమావేశం

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పురోగతిపై సమగ్ర సమీక్ష కోసం బుధవారం దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తేదీన ఉదయం 11.00 గంటలకు ఐడీఓసీ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు . ముందుగా ఈ సమావేశాన్ని మధ్యాహ్నం 3.00 గంటలకు నిర్వహించాలని నిర్ణయించగా, పరిపాలనా కారణాల వల్ల సమయాన్ని సవరించి ఉదయం 11.00 గంటలకు మార్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, సభ్యులు ఈ మార్పును గమనించి సమయానికి హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి అధ్యక్షతన జరగనుండగా, కో–చైర్మన్‌గా మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొననున్నారు. శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, మున్సిపల్ మేయర్స్ , దిశా కమిటీ సభ్యులు, సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతి, నిధుల వినియోగం, లక్ష్యాల సాధన, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై విస్తృతంగా చర్చించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలు, వివరాలతో సమావేశానికి సిద్ధంగా హాజరు కావాలని ఆదేశించారు.

# ఆలయానికి నూతన రథం కొనుగోలుకు విరాళం



లింగాల గణపురం ఏప్రిల్ 7 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని ఈ రోజు జీడికల్ శ్రీరామచంద్రస్వామి వారి దేవస్థానానికి సంపంగి గ్రూప్ సంస్థ అధినేత రమేష్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయానికి నూతన రథం కొనుగోలు కొరకు ఖర్చు సుమారు 5,50,000/- రూపాయలు అవుతుండగా 1,16,000/- రూపాయలు రథ తయారు సంస్థ వారికీ అడ్వాన్స్ గా విరాళం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఆలయ ఈఓ వంశీ , ఆలయ మాజీ చైర్మన్ ఎల మూర్తి ,ఆలయ మాజీ ధర్మకర్త శ్రీశైలం , సిబ్బంది భరత్ ,ఆలయ ప్రధాన అర్చకులు భార్గవచార్యులు , సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అధ్యాపకుల జీతాలు చెల్లించాలి

**-7వ వేతన సంఘ జీతాలు వెంటనే చెల్లించాలి**

**-టీఎస్ టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు**

**అయినేని సంతోష్ కుమార్**



హైదరాబాద్, ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలోనీ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురియవుతున్న ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్మెంట్ రావడం లేదని తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాడం లేదని పనిచేస్తున్న అధ్యాపకులకి గత కొన్ని నెలలుగా జీతాలలో కోతలు పెట్టడం జరుగుతుందని అన్నారు. మరికొన్ని కాలేజ్ లో 2 నుంచి 5 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. దీంతో అధ్యాపకుల జీవనం భారంగా మారిందన్నారు. గత కొన్ని నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడం లేదన్నారు. జీతాలు చెల్లించకపోవడం సరైంది కాదన్నారు. 7వ వేతన సంఘ జీతాలు చెల్లించడం లేదని, ఇచ్చే జీతం అయిన ఇస్తే బాగుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా, అధ్యాపకుల భవిష్యత్ దృష్ట్యా ఆలోచించి వారికి జీతాలు చెల్లించే విధంగా, విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలేజీలో ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో ఎక్కడ కూడా అమలు లేదని దీంతో విద్యార్థులు చాలా నష్ట పోతున్నారని అన్నారు. ఫ్యాకల్టీ క్యాడర్ రేషియో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కాలేజీలో పనిచేస్తున్న ఫ్యాకల్టీకి ఆక్సిడెంట్స్ పాలసీ ఉండాలని ఉందని, అనుకోని సంఘటన జరిగితే అధ్యాపకుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధంగా ఉండాలన్నారు. కానీ అది ఎక్కడ కూడా అమలు చేయక పోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. ఏఐసిటిఈ నిబంధనల ప్రకారంగా ఉన్న యాక్సిడెంట్ పాలసీని అమలు చేసే విధంగా అధ్యాపకుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ప్రజావాణి పిర్యాదుల పై అధికారులు సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట ఏప్రిల్ 06:(విజన్ ఆంధ్ర) : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు.ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి కార్యాలయంలోని ఫైల్స్ అన్ని సక్రమంగా ఉంచుకోవాలని ప్రతి కార్యాలయ సిబ్బంది అటెండెన్స్ తప్పనిసరిగా ఫేస్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని, కలెక్టరేట్ లోని ప్రతి కార్యాలయంలో ఫైల్స్ సరిగా లేకపోయినా, శుభ్రంగా ఉండని కార్యాలయాల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 28 దరఖాస్తులు, మున్సిపాలిటీ 6, డిఆర్డిఏ 4, డిపిఓ 4, మిగిలిన 20 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామా రావు, సీఈఓ జడ్పీ శిరీష ఆర్డీవో వేణు మాధవరావు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# జూలూరుపాడు పి హెచ్ సి లో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ

**- వేసవికాలంలో రోగుల పై అప్రమత్తంగా ఉండాలి.**

**- పక్క రాష్ట్రం నుండి వచ్చిన వలస కూలీల ఆరోగ్య సంరక్షణ పట్ల చిత్తశుద్ధితో పని చేయాలి.**

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**



జూలూరుపాడు విజన్ ఆంధ్ర ఏప్రిల్ 7 జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి విభాగాల పనితీరును ఆసుపత్రిలో చేరిన రోగులను వారి ఆరోగ్య పరిస్థితిలో అందిస్తున్న వైద్య సిబ్బంది పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు .తదుపరి బయట రోగులు వివరాలను వారి పట్ల వైద్య సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు సంబంధిత విభాగాల పనితీరును పరిశీలించిన కలెక్టర్ రానున్న వడదెబ్బల ప్రభావం రోగులు ప్రాణాపాయ పరిస్థితులతో ఆసుపత్రి కి వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలంలో వడదెబ్బల వైద్య సేవలు అందించాలని ఆసుపత్రిలో ఔషధాల గదిని పరీక్షించి నిల్వ ఉన్న మందులను పరిశీలించి సంబంధిత రికార్డులను సేకరించి చూసారు. ప్రభుత్వ ఆసుపత్రుల ఔషధాలు పక్కదారి పట్టే బహిరంగ ప్రదేశాలకు అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వ్యాసవికాల దృష్టం రోగులకు మండలంలోని అక్కడక్కడ చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో లకు సూచించారు. ఆసుపత్రిలో ఉన్న రోగాలను వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటూ నాకు ఎవరూ లేరు అంటూ ఒక హృదయ విదారకమైన సంఘటన విన్న కలెక్టర్ అంకిత్ అనాధగా పడి ఉన్న ఒక వృద్ధుని ఆవేదన విన్న కలెక్టర్ వెంటనే స్పందించి అ వృద్ధిని నీ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలి అని సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. రోగుల పట్ల అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి వారికి సేవలు అందించే బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రుల పై ఉంది అని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది పనితీరు సమయపాలన పాటించి వైద్యులకు తగు సేవలు చేయాలి అని సూచించారు. వేసవికాలం పట్ల రోగులకు ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ ఓ ఆర్ ఎస్ ల పంపిణీ చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఆలస్యం చేసిన సంగతి తెలిసిన కలెక్టర్ అంకిత్ వివరణ కోరి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రతి గ్రామం లో చలి వేంద్రాలు అందుబాటు లో ఉంచుకోవాలని వలస వచ్చిన ఆదివాసి కూలీల పట్ల అత్యంత శ్రద్ధతో వైద్యం అందించి వారికి సహాయ పడాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీ లో జిల్లా కలెక్టర్ అంకిత్ వెంట జూలూరుపాడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరు రవి ,జూలూరుపాడు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ,స్టాఫ్ నర్స్, ఆస్పత్రి సిబ్బంది ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# SC కార్పొరేషన్ భూమి లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**- పరిరక్షణ సమితి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.**



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 6 విజన్ ఆంధ్ర : పాలమూరు పట్టణ కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీలో సర్వేనెంబర్ 247 మరియు 250 విస్తీర్ణం 5 ఎకరాల 30 గుంటల భూమిని గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కీలకంగా పనిచేసిన వ్యక్తి అక్రమంగా అన్యాయంగా కార్పొరేషన్ భూమిని కాజేసి లేఅవుట్ చేసి ప్లాట్లుగా విక్రయించిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని. కార్పొరేషన్ సంబంధించిన భూమిలో రెవెన్యూ అధికారులు అక్రమంగా తప్పుడు పత్రాలు ఇచ్చి నిర్మాణాలకు సహకరించి దళితుల అభివృద్ధి కోసం ఉపయోగపడే భూమిని కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. సోమవారం సమితి సభ్యులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తను కలిసి వినతి పత్రం ఇచ్చారు. అక్రమంగా సర్వేనెంబర్ 247, మరియు 250 విస్తీర్ణము దాదాపు 5 ఎకరాల 30 గుంటల భూమిని కబ్జాదారుల కబంధహస్తాల నుంచి విముక్తి కలిగించి ఆ యొక్క భూమిని దళితుల అభివృద్ధి కోసం ఉపయోగించాలని చెప్పి జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలి అని చెప్పి కలెక్టర్ గారిని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆర్డీవోని విచారణ అధికారిగా నియమించి అక్రమ కట్టడాలను కూల్చివేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా సమితి నాయకులు జిల్లా కలెక్టర్కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ భూముల పరిరక్షణ సమితి నాయకులు ఐతీ. మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ పాతూరు తుపుడా ఆంజనేయులు , శిరసనుల్ల బాలరాజు మాదిగ ,బుర్ర సురేష్ మాదిగ,జుట్ల రవికుమార్ మాదిగ, ఆంజనేయులు మాదిగ,నరసింహులు మాదిగ,ఎయిర్టెల్ కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు అందుకున్న యాసరపు కర్ణాకర్,మచ్చ కుమార్



జనగామ, ఏప్రిల్06(విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన యాసారపు కరుణాకర్, యశ్వంతాపూర్ గ్రామానికి చెందిన మచ్చు కుమార్ కు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 19వ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కో చైర్మన్ డి సుదర్శన్ బాబు కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశు రామ్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాసరపు కర్ణాకర్ మాట్లాడుతూ సామాజిక సేవ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో దళిత బహుజన హక్కుల సాధన కోసం పనిచేస్తున్న నన్ను గుర్తించి అవార్డు ఇవ్వడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ అవార్డు తో నా మీద భాధ్యత పెరిగినది అని అన్నారు.నన్ను ప్రోత్సహిస్తున్న కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారు మల్లిగారి రాజు, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ సుధాకర్ రాజు,చెరుకూరి చంద్రయ్య, నెల్లుట్ల ప్రీతం,కొత్త దీపక్ రెడ్డి,కొమ్ము రాజు,కొండబోయిన రాజు, పబ్బ సతీష్,చెరుకూరి మౌనిక సంపత్,బొట్ల రాజన్ బాబు, బుదారపు రాజేష్ కు కృతజ్ఞతలు తెలిపారు

# సాగు చేస్తున్న పట్టా భూమిలో రోడ్డుకు మట్టి వేయడం దౌర్జన్యం

**- చిట్టిగిద్ద గ్రామం నవాబ్ పేట మండలం సర్వే నంబర్ 137**

**- బాపు నితిన్ రెడ్డికి సర్వే నంబర్ 137లో 5 ఎకరాల పట్టా భూమి కలదు**

**- పట్టాభూమిలో నుండి రోడ్డు కొరకు మట్టి పోయడంతో 2 ఎకరాల భూమి నష్టం**

**- జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితుడు బాపు నితిన్ రెడ్డి**

**- మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు బాపు నితిన్ రెడ్డి**




వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : అక్రమంగా దౌర్జన్యంగా సర్వే నంబర్ 137 లో రోడ్డు కొరకు మట్టి వేశారని నవాబ్ పేట మండలం చిట్టిగిద్ద గ్రామ నివాసి బాపు రాంరెడ్డి కుమారుడు బాపు నితిన్ రెడ్డి ఆరోపించారు. బాపు నితిన్ రెడ్డి పేరు మీద 5 ఎకరాల భూమి పట్టా ఉన్నదని అన్నారు. వ్యవసాయం చేస్తున్న పట్టా భూమిలో నుండి రోడ్డు కొరకు మట్టి వేయడంతో 2 ఎకరాలు నష్టం జరుగుతున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ జరిగిన నష్టం గురించి వివరించారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామంలో సర్వే నంబర్ 137లో ఐదు ఎకరాల పట్టాభూమి ఉన్నదని అన్నారు. 2016లో గత సర్పంచ్ మా భూమిలో నుండి మట్టి రోడ్డు వేస్తే మేము హైకోర్టును ఆశ్రయించామని ఆయన తెలిపారు. పట్టా భూమిలో నుండి రోడ్డు వేయరాదని హైకోర్టు మాకు అనుకూలంగా 2018 లో తీర్పునిచ్చిందని ఆయన తెలిపారు. హైకోర్టు తీర్పు ఉత్తర్వుల నంతరం నేను ( బాపు నితిన్ రెడ్డి ) కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాను అని ఆయన మీడియా ముఖంగా తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించి పొలం దగ్గరకు వస్తే నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వేస్తానని బెదిరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. రోడ్డు వేయుటకు మా పొలములోని చెట్లను పొదలను సరిహద్దులను పూర్తిగా తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సర్పంచ్ శ్రీధర్ రావు దౌర్జన్యంతో 15 రోజుల క్రితం మా పట్టా భూమిలో నుండి మట్టి రోడ్డును వేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మా పట్టా భూమిలో నుండి రోడ్డు వేయడంతో సుమారు రెండు ఎకరాల పట్టా భూమిని కోల్పోతున్నామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ను కలిసి మా పట్టా భూమిలో నుండి రోడ్డు వేయరాదని ఫిర్యాదు చేశామని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులపై కఠిన ఆదేశాలు

**- నిర్లక్ష్యం చేస్తే సహించం - కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 07(విజన్ ఆంధ్ర) : జిల్లాలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు కఠినంగా ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, శాఖాధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా ప్రజల వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, కలెక్టర్ ఒక్కొక్క దరఖాస్తును శ్రద్ధగా పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే ఎండార్స్ చేశారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణ నివేదికలు సమర్పించాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరించిన కలెక్టర్, అర్హులైన వారికి న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా వచ్చిన దరఖాస్తులు వికలాంగురాలి పెన్షన్ నిలిచిపోవడం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టా బుక్ అందకపోవడం రేషన్ కార్డు మంజూరు ఆలస్యం గ్రామాల్లో వైద్యశాలల లేమి నిరుద్యోగికి ఉపాధి కల్పన అభ్యర్థన ఈ దరఖాస్తులన్నింటినీ సంబంధిత శాఖలకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో పాఠశాలలు, వసతి గృహాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని గుర్తించిన కలెక్టర్, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, వారంలోపే లోపాలు సరిచేయాలని ,పర్యవేక్షణ మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కాని మండల ప్రత్యేక అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇకపై తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే పరిపాలన అందించడం ప్రతి అధికారికి బాధ్యత అని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# కాకర్ల గ్రామం లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**- రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అతిపెద్ద పార్టీగా నిలవబోతున్నది బిజెపి పార్టీ.**

**- మండల అధ్యక్షులు బి రమేష్.**

జూలూరుపాడు, ఏప్రిల్ 6 (విజన్ ఆంధ్ర) : జూలూరుపాడు మండలం, కాకర్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీ జే పీ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు భూక్య రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపన ప్రాముఖ్యతను వివరించారు. దేశ అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తున్నదని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.




కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఉపాధ్యక్షుడు ధరవత్ బాలకిషన్, యువమోర్చా నాయకుడు గుగులోత్ రాంబాబు, కార్యదర్శి గుగులోత్ బాబులాల్, గిరిజనమోర్చా అధ్యక్షుడు భూక్య రవి, పూసులూరి మనోహర్, కర్నాటి వీరభద్ర రావు, కిష్టంశెట్టి గోపాల రావు, పాతర్లపాటి నవీన్, కళ్యాణపు వెంకటప్పయ్య, రొద్ద సతీష్, బాణోత్ పృథ్వి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా ప్రజా దివాస్ లో 18 ఫిర్యాదులు

**- ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ**



భూపాలపల్లి జిల్లా 06 ఏప్రిల్ ( విజన్ ఆంధ్ర) : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 18 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రజావాణికి 80 దరఖాస్తులు

**- ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటాము. కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి జిల్లా 06 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 80 దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం సంబంధిత శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. కాటారం సబ్ కలెక్టర్, డిపిఓ, డిఆర్డీఓ, పీఆర్ ఈఈ, మున్సిపాలిటీ, ఆర్డీఓ, విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వచ్చే వారం లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో సరైన ప్రగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, వాటి పరిష్కారంలో జాప్యం జరిగితే యంత్రాంగంపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి.

**- కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా.**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా. అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవెన్యూ), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 233 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 82 వచ్చాయి, అన్ని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# మరో కీలక మైలురాయి సాధించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**- చారిత్రక ఆలయానికి కేంద్రం నుంచి భారీ నిధులు**
**- ఎంపీ డా.కడియం కావ్య పట్టుదలతో కాకతీయుల వైభవానికి పునర్జీవం**
**- పలుమార్లు కేంద్ర మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎంపీ డా. కడియం కావ్య చివరకు ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు.**
**- కేంద్ర మంత్రికి, పురావస్తు శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మరో కీలక మైలురాయిని సాధించారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన హనుమకొండలోని రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల గుడి అభివృద్ధి కోసం కేంద్రం నుంచి భారీ నిధులు మంజూరు కావడంలో ఎంపీ డా.కడియం కావ్య కృషి ఫలించింది. వేయి స్తంభాల ఆలయం, అదే ప్రాంగణంలోని కల్యాణ మండపం అభివృద్ధి, విస్తరణతో పాటు మిగిలిపోయిన పునరుద్ధరణ పనుల కోసం రూ.14.44 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో ఎంపీ కడియం కావ్య కీలక పాత్ర పోషించారు. ఈ నిధులతో కాకతీయుల కాలం నాటి శిల్ప వైభవాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పనులు చేపట్టనున్నారు.గతంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గారిని పలుమార్లు కలిసి, వేయి స్తంభాల గుడి అభివృద్ధి అవసరాన్ని వివరిస్తూ ఎంపీ చేసిన నిరంతర ప్రయత్నాలే ఈ ఫలితానికి కారణం అయ్యాయి. గతంలో పురావస్తు శాఖ అధికారులతో కలసి స్వయంగా ఆలయాన్ని సందర్శించి, పునరుద్ధరణ అవసరాలను అధ్యయనం చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వెంటనే కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఇటీవల కేంద్ర పురావస్తు శాఖ పనులకు టెండర్లు పిలవడంతో పనులు ప్రారంభానికి రంగం సిద్ధమైంది. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో పాటు పురావస్తు శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి, ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. గత ఏడాది కేంద్ర మంత్రిని కలసి సుమారు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసిన విషయం గుర్తు చేస్తూ, అందుకు సానుకూలంగా స్పందించిన కేంద్రం రూ.14.44 కోట్లు కేటాయించడం వరంగల్ అభివృద్ధికి శుభసూచకమని పేర్కొన్నారు. కాకతీయుల శిల్ప కళా సంపదకు ప్రతీకగా నిలిచిన వేయి స్తంభాల గుడి అభివృద్ధి ద్వారా పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. వారసత్వాన్ని కాపాడుతూ అభివృద్ధి" అనే లక్ష్యంతో ముందుకు సాగుతూ వరంగల్ లో నూతన ప్రాజెక్టుల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య గారికి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఈట్ రైట్ వాక్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్

**- వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలు కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి - కలెక్టర్ రాహుల్ శర్మ .**




భూపాలపల్లి జిల్లా 06 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : ఆరోగ్య వారోత్సవాల నిర్వహణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఈట్ రైట్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజారోగ్యంపై ప్రతి రోజు జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం మరియు ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా ప్రతి రోజుకు ప్రత్యేక థీమ్‌లను నిర్ణయించి, అనుసంధానిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు థీమ్‌లు మరియు ముఖ్య లక్ష్యాలు: 06.04.2026 ఆహార భద్రత దినం: ఆహార భద్రత నిబంధనల పాటింపును బలోపేతం చేయడం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడం, సురక్షిత పోషకాహార పద్ధతులను ప్రోత్సహించడం. 07.04.2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం: సమగ్ర ఆరోగ్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంపు, ఆరోగ్యకర జీవనశైలిపై దృష్టి సారించడం. 08.04.2026 ఎయిడ్స్ అవగాహన దినం: హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన, ముందస్తు పరీక్షలు, నివారణ చర్యలను బలోపేతం చేయడం. 09.04.2026 సురక్షిత మాతృ దినం: మాతా, శిశు మరణాలను తగ్గించేందుకు ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స, ప్రసవానంతర సంరక్షణపై దృష్టి సారించడం. 10.04.2026 ఆయుష్ దినం: యోగా, హోమియోపతి వంటి ఆయుష్ విధానాల ద్వారా ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించడం. 11.04.2026 మాదకద్రవ్యాల నియంత్రణ దినం: మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, నియంత్రణ చర్యలు, ఔషధాల నాణ్యత పర్యవేక్షణ. ప్రధాన కార్యక్రమాలు: ఈ వారోత్సవాలలో భాగంగా ఆరోగ్య శిబిరాలు, స్క్రీనింగ్ పరీక్షలు, పోషకాహార కౌన్సెలింగ్, గృహ సందర్శనలు, ప్రసూతి శిబిరాలు, యోగా శిబిరాలు, ఆయుష్ వైద్య శిబిరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు (GGH), కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు (CHC), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHC) మరియు ఉప కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన స్పష్టంచేశారు. ఆహార భద్రత అధికారి, ఎన్సిడి ప్రోగ్రామ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, ఆయుష్ ఇన్‌చార్జ్‌లు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు ఈ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఆంధ్ర కథనానికి స్పందించిన ఆత్మీయ సేవ సొసైటీ.

***ఈనెల ఏప్రిల్ 1వ తారీకు రాసిన కథనానికి స్పందించిన సేవన్ అందించిన సొసైటీకి విజన్ ఆంధ్ర తరఫున కృతజ్ఞతలు.***



భూపాలపల్లి జిల్లా 06 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : ఈరోజు భూపాలపల్లి అంబేద్కర్ చౌక్ దగ్గర ఆత్మీయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్త భీమనాథుని సత్యనారాయణ హాజరై ఆత్మీయ సేవ సొసైటీ వ్యవస్థాపకుడు బయ్యన మహేందర్ ని శాలువతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ దానాల్లో నీరు ప్రయాణికులకు అందించి ఒక గొప్ప అంశంగా మనం చెప్పుకోవచ్చు, రోజు వందలాది మంది ప్రజలు ప్రయాణికులు ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తారని. వీరి కోసం. చలివేంద్రం ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తు వారి దాహాన్ని తీరుస్తుతీరుస్తున్న మహేందర్ కు అభినందనలు తెలియజేశారు .

## మణుగూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 07 (విజన్ ఆంధ్ర) : సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మణుగూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసింగ్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రతను కాపాడాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. 100 డయల్‌కు ఫోన్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం అందించాలని, పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న కొత్త పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. పాత పోలీస్ క్వార్టర్స్ పరిస్థితిని కూడా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ నాగబాబు, ఎస్సై శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం కోసం సురక్షిత ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి..

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి. వెంకటరమణ**



సూర్యాపేట ఏప్రిల్ 06:(విజన్ ఆంధ్ర) : ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం కోసం సురక్షిత ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా,, పెండెం వెంకటరమణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఆరోగ్య భద్రతా విభాగం,సూర్యాపేట ఆధ్వర్యంలో వాక్ థాన్ (ఆహార భద్రతా ర్యాలీ)ను స్థానిక గాంధీ పార్కు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా పెండెం వెంకట రమణ, జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి ర్యాలీ ఆహార భద్రత, ఆరోగ్యమే మహాభాగ్యం వంటి నినాదాలతో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ వరకు సాగింది. ర్యాలీ అనంతరం కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు అవగాహన సమావేశం నిర్వహించటం జరిగినది. ఈ సందర్భముగా జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా పిండెం వెంకట రమణ తెలిపారు. సురక్షితమైన మరియు పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆ సురక్షిత ఆహారం వల్ల ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఆహారం త్వరగా పాడవ్వడం వల్ల జాగ్రత్తలు మరింత అవసరమని సూచించారు. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ తీసుకోకుండా వుండాలని, శీతల పానీయాలను తీసుకోకుండా కొబ్బరి బొండాలను తీసుకోవాలని, పాకెట్ల ద్వారా లభించే ఆహారాలు, తినుబండరాలు తినేముందు గడువు తేదీని పరిశీలించ వలసినదిగా సూచించారు.జిల్లాలోని హూటళ్లు, రెస్టారెంట్లు, ఆహార వ్యాపారులు ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఏదైనా ఆహార సంబంధిత ఫిర్యాదులు ఉంటే సమీప ఆరోగ్య అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బి. ప్రభాకర్, జిల్లా వెల్ఫేర్ అధికారి నర్సింహారావు, డిప్యూటీ డిఎంహెచ్వో డా జి. చంద్రశేఖర్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అద్యక్షులు అన్నం రామకృష్ణా రెడ్డి, కార్యదర్శి పోల నర్సింహారావు, వి సంజీవ్ రెడ్డి, సత్తెయ్య, మత్స్యగిరి, మోతిలాల్, ఐజికె శర్మ, కృష్ణ మూర్తి, ఉమేశ్ రెడ్డి మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు నర్సింగ్ కళాశాలల విద్యార్థినీలు, పారా మెడికల్ కళాశాలల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలికలకు సైకిళ్ల పంపిణీ




కొడకండ్ల, ఏప్రిల్06(విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంతాల్లో చదువు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికలకు తోడ్పాటు అందించేందుకు వరంగల్ రోటరీ క్లబ్ ముందుకు వచ్చింది. జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు వరంగల్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు దీకొండ నరసింహారావు ఆధ్వర్యంలో 10 సైకిళ్లను పంపిణీ చేశారు. బోడోనికుంట తండా వంటి దూర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ పాఠశాలకు రావడానికి సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామిరెడ్డి అశోక్ రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో వారి చదువుకు ఆటంకం కలగకుండా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ మాజీ అధ్యక్షుడు దీకొండ నరసింహారావు మాట్లాడుతూ పిల్లలు ముఖ్యంగా బాలికలు విద్యలో ముందుకు సాగాలని, రవాణా సమస్యల కారణంగా ఎవ్వరూ చదువును మధ్యలో వదిలేయకూడదు అని అన్నారు. అలాగే విద్యే భవిష్యత్తుకు బలమైన పునాదని ప్రతి విద్యార్థి తన కలలను నిజం చేసుకోవాలంటే విద్య అనివార్యం అని, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ అవసరం అని. వారు చదివితే కుటుంబం, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామిరెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినులు చాలా దూరం నడుచుకుంటూ రావాల్సి వచ్చేది అని ఈ సైకిళ్ల వల్ల వారికి ఎంతో ఉపశమనం కలుగుతుంది అని ఇకపై చదువుపై మరింత దృష్టి పెట్టే అవకాశముంది అని తెలిపారు. రోటరీ క్లబ్ చేసిన ఈ సహాయం మా విద్యార్థుల భవిష్యత్తును మారుస్తుంది అని ఆయన అన్నారు. బూర్గుల ఫౌండేషన్ అధ్యక్షులు బూర్గుల కమలాకర్ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మార్పుకు దారితీస్తాయి అని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే మనమందరం కలిసి పనిచేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడం మా లక్ష్యం అని తెలిపారు. మొండ్రాయి గ్రామ సర్పంచ్ గునుగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఇలాంటి సహాయం చాలా అవసరం అని బోడోనికుంట తండా నుండి వచ్చే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రోటరీ క్లబ్ ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. ఈ సైకిళ్లు వారి చదువులో నిరంతరతను తీసుకువస్తాయి అని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల్లో కొనసాగాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. సైకిళ్లు అందుకున్న విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇకపై సమయానికి పాఠశాలకు వెళ్లగలమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు రోటరీ క్లబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇతర సంస్థలకు కూడా ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గుల ఫౌండేషన్ అధ్యక్షుడు బూర్గుల కమలాకర్, బోడోనికుంట తండా సర్పంచ్ బానోతు రవి, మొండ్రాయి గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశానికి దశ దిశ చూపించింది బీజేపీ..

సూర్యాపేట, మార్చి 06 :(విజన్ ఆంధ్ర) : భారతదేశానికి దశ దిశ చూపించి అన్ని రంగాల్లో అబివృద్ధి చేసిన ఘనత బీజేపీ పార్టీదే అని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్రావు నివాసం వద్ద బీజేపీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంబాయినగరంలో ఆవిర్భావించిన బీజేపీ పార్టీ అతి తక్కువ కాలంలో దేశంలో అధికారం సాధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆటల్ బిహారి వాజ్పేయి ప్రధానిగా ఉన్న సమయంతో పాటు నేడు మూడు దఫాలుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ వరకు ఆనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అభివృద్ధి జరిగిందన్నారు. దేశంలోని మారు మూల పల్లె వరకు అర్హులైన నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకంతో నేడు లబ్ది పొందుతున్నారని అన్నారు. గత ప్రభుత్వాల కాలంలో పరిష్కారం కాని అనేక సమస్యలను బీజేపీ అధికారంలో నరేంద్రమోదీ పరిష్కరించి దేశ కీర్తిని పెంచారన్నారు. అందుకే ప్రజలు దేశంలోని 350పార్లమెంట్ స్థానాల్లో 2019లో జరిగిన ఎన్నికల్లో భారీ విజయాన్ని అందించి మూడోసారి హ్యాట్రిక్ విజయం అందించారని గుర్తు చేశారు. దేశాభివృద్ధికి పాటు



పడుతున్న బీజేపీ పార్టీకి అండగా నిలువాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. ఆబిద్, జిల్లా నాయకులు సలిగంటి వీరేందర్, బూర మల్సూర్, సంద్యాల సైదులు, రంగినేని లక్ష్మన్రావు, గోగుల రమేష్, సలిగంటి శ్రీనివాస్, గట్ల ఉమేష్, సిరిపంగి ప్రసాద్, గిలకత్తుల కరుణాకర్, యర్లగడ్డ రామారావు, బండపల్లి శ్రీనివాస్, చెన్నబోయిన రాజేష్, ఎల్గూరి రామ్మూర్తి, కోడి లింగయ్య, సంగు కరుణాకర్, రాపోలు ఉపేందర్, గుడిసె వెంకటేష్, రంగినేని రోహిత్, జనార్ధన్రెడ్డి, పుల్లారెడ్డి, మైనార్టీ మోర్చి పట్టణ అధ్యక్షులు షేక్ సలీంపాషా, జిల్లా మహిళా నాయకురాలు తాడూరి జ్యోతి, గుండు కల్పన, వీరవెల్లి ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**- ప్రజావాణిలో 107 పిర్యాదుల స్వీకరణ**

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 6 విజన్ ఆంధ్ర : ప్రజావాణి లో అర్జిదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారుల ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి ఫిర్యాదులు పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు మండలాల నుండి తహశీల్దార్లు, యం.పి.డి.ఓ లు ఆన్లైన్ ద్వారా ప్రజావాణిలో తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్న చింత కుంట మండల తహసీల్దార్ తో మాట్లాడుతూ మండలానికి సంబంధించిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ వెంటనే వాటిని పరిశీలించి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 107 పిర్యాదులను అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ. రామ్ రెడ్డి, జెడ్.పి. సి.ఈ.ఓ ఇంచార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, ఆర్.డి.ఓ .నవీన్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

# అశోక కాలనీలో ఆలయ నిర్మాణానికి శ్రీకారం..

**- భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని దంపతులు..**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 57వ డివిజన్ పరిధిలోని అశోక కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సతీమణితో నాయిని నీలిమ రెడ్డి తో కలిసి కుటుంబ సమేతంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాలనీ పెద్దలు, భక్తులు ఏకమై, ఆత్మీయతతో ఆలయ నిర్మాణం చేపట్టడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి అనుగ్రహంతో కాలనీ ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్వాక్రా భవనం నిర్మాణం

**- పిల్లర్లతో పాటు బేస్మెట్ నిర్మాణం పూర్తి**

**- బేస్మెట్ లెవెల్ మట్టితో మొరం నింపవలసి ఉన్నది**

**- గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ సుద్దగల్ల సంగీత లింగం ముదిరాజ్**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తామని గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ సుద్ధగల్ల సంగీత లింగం ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో డ్వాక్రా భవనం నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని ఆమె తెలిపారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోగల గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి మధుకర్ రెడ్డితో కలిసి విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో పది లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఆమె స్పష్టం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ భవనం నిర్మాణంతో మహిళా సమాఖ్య సభ్యులు అందరూ ఒకే చోట కూర్చొని వివిధ సమస్యలపై చర్చించుకునే అవకాశం కలుగుతుందని ఆమె అన్నారు. త్వరలో మహిళా సమైక్య భవనం నిర్మాణం పూర్తి చేయనున్నామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# కలసి కట్టుగా పని చేసి సంఘాన్ని అభివృద్ధి చేయాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : నూతనంగా ఎన్నికైన భట్రాజ్ కుల సంఘం సభ్యులు కలసి కట్టుగా పనిచేసి సంఘాన్ని అభివృద్ధి చేయాలని ఎన్నికల అధికారులు జయవీర్ రాజు ,మహేందర్ రాజు అన్నారు.హనుమకొండ లో సోమవారం ఉదయం భట్రాజ్ కుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుల కుటుంబ సభ్యులు దాదాపు వంద మంది పాల్గొన్నారు.గతంలో పనిచేసిన సంఘం సభ్యులు చేసిన పలు కార్యక్రమాలను సభకు ముందు ఉంచారు.తదుపరి మూడు సంవత్సరాల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన నివేదికను కార్యదర్శి పుస్తక రూపంలో ప్రతి ఒక్కరికి అందజేశారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో సభ్యులు అందరూ కలిసి కట్టుగా ఇరవై ఒక్కరితో కూడిన కులసంఘం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు . అధ్యక్షుడి గా రఘు రామరాజును.ఎన్నుకోగా కార్యదర్శి గా శ్రీధర్ రాజు ,కోశాధికారిగా ఆనంద గజపతి రాజును ప్రకటించారు .తదుపరి జరిగిన కార్యక్రమం లో నూతనంగా ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

# భూదాన్ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




ఖమ్మం ఏప్రిల్ 6 ( విజన్ ఆంధ్ర ) : ఖమ్మం వెలుగుమట్ల భూధాన్ భూమిలో భూదాన్ బోర్డు వారు 31.7 ఎకరాల భూమిని 27 మంది నిరుపేద రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని, 1953 నుంచి 1960 మధ్యకాలంలో ఈ భూములను సాగు కోసం నిరుపేద రైతులకు ఆనాడు అప్పగించటం జరిగిందని బోధన్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూధన్ రైతులు వారి కుటుంబ సభ్యులు బందెల వెంకన్న, బందెల కృష్ణ, రెంటపల్లి మోతరయ్య, ఎస్ కే జానీ మియా లు మాట్లాడుతూ... బోధన్ బోర్డు వారు 1953 నుంచి 1960 సంవత్సర మధ్య కాలంలో పుట్టకోట, గొల్లగూడెం, గోపాలపురం తదితర గ్రామాలకు చెందిన 27 మంది నిరుపేదలకు సర్వే నెంబర్ 147, 148, 149 సర్వే నెంబర్లలో 31.7 ఎకరాల భూమిని దానంగా సాగు కోసం ఇచ్చారని తెలిపారు. శీలం మంగయ్యకు రెండు ఎకరాలు, షేక్ సైదులు కు ఎకరం 20 కుంటలు, హాబీ కి రెండు ఎకరాలు, రెడ్డి బోయిన రంగయ్యకు రెండు ఎకరాలు, బందెల లక్ష్మయ్యకు ఎకరం, షేక్ అక్బర్ సాబ్ కు రెండు ఎకరాలు, మద్దెల లచ్చయ్యకు ఎకరం, యలీజాల పున్నయ్యకు ఎకరం, మహమ్మద్ ఖాసిం కు ఎకరం 20 గుంటలు , దోమల అచ్చయ్యకు రెండు ఎకరాలు రెంటుపల్లి సుబ్బయ్యకు రెండెకరాలు, పల్నాటి చంద్రయ్యకు రెండు ఎకరాలు ఇలా 27 మందికి భూధాన్ బోర్డు వారు పంట సాగు చేసుకునేందుకు వ్యవసాయ రైతు కూలీలకు భూములు అప్పగించటం జరిగిందని వెల్లడించారు. గత ఏడు సంవత్సరాల క్రితం కొందరు వ్యక్తులు తమపై దౌర్జన్యానికి దిగి మా భూములలో గుడిసెలు వేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకున్న తమను తమ కుటుంబ సభ్యులను కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగి కొట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం ఆ గుడిసెలను తొలగించి గుడిసెలు కోల్పోయిన వారికి అదే స్థలంలో ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి హక్కు కలిగిన రైతులకు కనీసం సమాచారం ఇవ్వకుండా మా భూములను ఎలా ఇతరులకు కేటాయిస్తారని ప్రశ్నించారు. పహాని, పట్టాదారు పాసుపుస్తకాలు హక్కు కలిగి ఉన్న తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని వారు జోక్యం చేసుకొని భూములు కోల్పోయిన నిరుపేద రైతులమైన తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో దోమల నాగరాజు, పర్నాటి బుచ్చి రాములు, లకావత్ నాగేశ్వరరావు, దోమల రాము, గండికోట మనీ, కుర్ర రామ సైదులు, ఎస్కే జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటా సీపీఐ

**- పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ కి విరివిగా విరాళాలు ఇవ్వండి.**

**- హనుమకొండ లో ప్రారంభించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**




హనుమకొండ జిల్లా ప్రతినిధి 06 ( విజన్ ఆంధ్ర ) : ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ కి విరివిగా విరాళాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ నగరంలోని బాలసముద్రంలో ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ ప్రచారాన్ని ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి చేపడుతున్నామన్నారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గుడిసె వాసులకు పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్ లు, సాగునీరు వంటి స్థానిక సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఆలస్యం జరుగుచున్నదని అన్నారు. దీంతో ప్రజలు హామీల అమలుపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యురాలు మంద సదాలక్ష్మి , పార్టీ నాయకులు ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, ఎదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, యేశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాలోత్ శంకర్ నాయక్, కండె నర్సయ్య, బరిగెల కుడిస్వామి, రాజరాపు రత్నం, సలకుల స్వరూప, రాజరాపు శ్రీను, బోడిగె కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్క్‌ఫెడ్ సహకారంతో హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల పరిధిలోని వంగపహాడ్, నాగారం గ్రామాలలో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు మరియు కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాగరాజు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు న్యాయమైన ధరలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, మధ్యవర్తుల ద్వారా రైతులు నష్టపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకే పంటను తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని, అందుకే రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రైతులకు మేలు చేసే విధంగా అనేక నిర్ణయాలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులకు సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు... అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారి పక్షాన నిలబడి ప్రతి సమస్యను పరిష్కరిస్తుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు..అనంతరం గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శిక్షణ తరగతులు జరుగుతుండగా ముఖ్యఅతిథిగా పాఠశాలకు వెళ్లి వారితో సరదాగా గడిపి ఒక మొక్కను నాటి వారికి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాక్స్ ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ప్రజలు ఆరోగ్యా అంశములపైన పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి,

**- ముఖ్యంగా తీసుకునే ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**- నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 ( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని ఒక్కొక్క రోజు ఒక్కొక్క ఆరోగ్య అంశం పైన అవగాహన కార్యక్రమాలు , శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు ఫుడ్ సేఫ్టీ విభాగం వారి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుండి కాళోజీ జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని గౌరవ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం అనేక కార్యక్రమములు చేపడుతున్నదని అందులో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, చదువుకున్న వారు ఇతరులకు అన్ని ఆరోగ్య అంశముల పట్ల అవగాహన కలిగించాలనితినే ఆహారం మరియు మంచినీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని , జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఫుడ్ సేఫ్టీ కి సంబంధించిన ్రాశ్రీఖుఝితీఎం మరియు నినాదాలతో కాళోజీ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ బ్రహ్మాజీ, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి పోచమ్మ కుంట ,జీఎంహెచ్ లస్కర్ సింగారం ఆరోగ్య కేంద్రాలకు చెందిన , హెల్త్ అసిస్టెంట్లుఏఎన్ఎంలు ,ఆశాలు, రోహిణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ మరియు ఏకశిలా నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## రైతులకు వర్షాకాలం వరి పంట బోనస్ డబ్బులు చెల్లించాలి.

***జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతుల సమస్యలపై సమావేశం నిర్వహించిన. రవి పటేల్.***



భూపాలపల్లి జిల్లా 06 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : జిల్లాలోని పలువురు రైతులు వర్షాకాలం వరి పంటకు సంబంధించిన బోనస్ డబ్బులు ఇప్పటివరకు తమ ఖాతాల్లో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వారు పలుమార్లు వ్యవసాయ అధికారుల వద్దకు, బ్యాంకుల వద్దకు తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. కలెక్టర్ గారికి కూడా పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. దీనిపై రవి పటేల్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సన్నవల పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. రైతులను అధికారుల చుట్టూ తిప్పించడం అన్యాయం అని విమర్శించారు. జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ అధికారులు తక్షణమే స్పందించి రైతుల బోనస్ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా మరియు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఏ ప్రభుత్వం వచ్చినా రైతులకు న్యాయం చేయడంలో విఫలమవుతోందని, ప్రకృతి ఒడిదుడుకులను ఎదుర్కొని పంట పండించిన రైతులకు అధికారులు అన్యాయం చేయడం సహించబోమని రవి పటేల్ అన్నారు. రైతులకు ఏ సమస్య వచ్చినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారం రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇచ్చిన గడువులో సమస్య పరిష్కారం కాకపోతే, టీఆర్పీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని రవి పటేల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఏప్రిల్ -06 ( విజన్ ఆంధ్ర ) : విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి హెల్త్ కార్డు రూపొందించే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలలో తిరుగుతూ మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్లను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం సోమవారం విద్యార్థు లకు అందించడానికి సిద్ధం చేస్తున్న అన్నం, కూరలను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, కావాలసిన ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం తమ పరిధిలో ఉన్న కేజీబీవీ, గురుకులం, ప్రభుత్వ విద్యా సంస్థలను తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులు, భోజన నాణ్యత పర్యవేక్షించాలని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలను ఆర్.బీ.ఎస్.కే. ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి డిజిటల్ హెల్త్ కార్డు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని వివరించారు. వంట సిబ్బంది శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వం అమలు చేసే మెనూ ప్రణాళిక పద్దతులు ద్వారా భోజన నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ పదవతరగతి పరీక్షలలో వందశాతం ఫలితాలు వచ్చే విధంగా చొరవ చూపాలని, ప్రత్యేక విద్యా క్లాసుల ద్వారా శిక్షణ ఇస్తూ పోటీ ప్రవేశ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేసి వాటిలో మంచి ర్యాంకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధులతో కేటాయించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, ఖమ్మం రూరల్ కెజిబివి స్పెషలాఫీసర్ ఆసియా బేగం, విద్యాశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10 వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 6 ( విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, జిల్లాలో మొత్తం 16 వేల 495 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఫీల్డ్ విజిట్స్‌లో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లపై సరైన దృష్టి లేదని, పనుల పురోగతి తక్కువగా ఉందని గమనించామని తెలిపారు. ప్రజావాణిలో గృహాలపై ఎక్కువ సంఖ్యలో వినతులు రావడం మండలాల్లో పనితీరును సూచిస్తోందని అన్నారు. ఇసుక సమస్య కూడా ప్రస్తుతం పరిష్కారమైందని, ఇక పనుల పురోగతి గణనీయంగా పెరగాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 9 వేల 217 ఇళ్లు స్లాబ్ దశలో ఉండగా, సుమారు 2 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరులోగా కనీసం 8 వేలు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లను పూర్తిచేసి, మొత్తం 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించడం తక్షణ లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరులోగా 10 వేల ఇళ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని సాధించేందుకు వారాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఏప్రిల్ 10, 17, 24, 30 తేదీలను సమీక్ష రోజులుగా నిర్ణయించి వారం, వారం జరిగిన పురోగతిని సమీక్షిస్తామని, బిల్లుల చెల్లింపుల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని సూచించారు. గుడిసెల రహిత తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, జిల్లాలో గుడిసెలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా గుడిసెల గుర్తింపు సర్వేను థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చేస్తామని, తప్పులు ఉంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు గుడిసెలపై సరైన సమాచారం వెంటనే సేకరించాలని ఆదేశించారు. గుడిసెలలో నివసిస్తున్న వారిని, టార్పాలిన్ కవర్ల క్రింద నివసించే వారిని, హోమ్ లెస్ వారిని గుర్తించాలని సూచించారు. ఈ సర్వే ఖచ్చితంగా నిర్వహించి 2 రోజుల్లోపు తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గుడిసెల గుర్తింపు అనంతరం, మొదటి దశలో ఇళ్లు నిర్మించని లబ్ధిదారుల వద్ద మిగిలిన ఇళ్లను గుడిసెలలో నివసించే వారికి కేటాయించా లని సూచించారు. జిల్లాలో సుమారు 1,943 గృహాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని పేర్కొన్న జిల్లా కలెక్టర్, అందులో 252 గృహాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద లబ్ధిదారులు ప్రారంభించ లేకపోయారని, మొదటి దశలో గృహాలు మంజూరై కూడా ఆర్థిక సమస్యల వల్ల పనులు ప్రారంభించ లేకపోయిన 252 గుడిసెల లబ్ధిదారుల ఇళ్లను ఒక వారం లోపు వెంటనే ప్రారంభించాలన్నారు. ఇందు కోసం రుణాలను మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**- కలెక్టర్ ప్రతీక్ జైన్.**



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 6 (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 29 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ఒప్పందాలు కుదుర్చుకున్న క్వాలిటీ కేర్




హైదరాబాద్, ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర) : దేశంలో ప్రముఖ ఆరోగ్య సేవల సంస్థ క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రీన్ ఎనర్జీ వైపు కీలక అడుగు వేసిందని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్ క్యాప్టివ్ సోలార్ ప్రాజెక్ట్ లో భాగంగా ఏఎంపిఐఎన్ ఎనర్జీ, రేడియన్స్ రెన్యూవబుల్స్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. పర్యావరణ ప్రయోజనకరమైన ఈ ప్రాజెక్ట్ ఒప్పందాల ద్వారా మొదటి దశలో ఒడిశా, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని ఐదు ఆసుపత్రులకు సౌర విద్యుత్ సరఫరా ప్రారంభం అవుతుందని తెలిపారు. 30 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా దీర్ఘకాలికంగా 80 శాతం గ్రీన్ ఎనర్జీ వినియోగంతో విద్యుత్ ఖర్చుల్లో సుమారు 20 శాతం తగ్గింపు దిశగా అడుగు వేస్తున్నట్లు చెప్పారు. రెండో దశలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మూడో దశలో కేరళ, నాలుగో దశలో మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు చేర్చబడతాయని అన్నారు.

## దేశ ప్రజలు ఆర్థిక సామాజిక రంగాల్లో అభివృద్ధి చేందాలి



జడ్చర్ల, ఏప్రిల్ 6, విజన్ ఆంధ్ర : దేశ ప్రజలు ఆర్థిక సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో బిజెపి పని చేస్తుందని బిజెపి అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు.సోమవారం జడ్చర్ల నియోజకవర్గం నవాబు పేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా నవాబు పేట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బిజెపి పార్టీ భారత మాత సేవలో అత్యున్నత విలువలతో కూడినటువంటి పార్టీగా గుర్తింపు పొందడం దేశం కోసం ధర్మం కోసం బిజెపి పార్టీ స్థాపన జరిగిందని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అత్యున్నతమైన వంటి దేశ ఔన్నత్యం కోసం ధర్మం కోసం దేశ ప్రజలను శ్రేయస్సునే ముఖ్యద్వేయంగా సాగుతుందని బిజెపి పార్టీతోనే ఆర్థిక సామాజిక అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా దేశ సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని , దేశంలో బిజేపీ పార్టీ కీలకమైనటువంటి పాత్ర వహిస్తుందని కొనియాడారు. పార్టీ కార్యకర్తల అందరికీ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు. ఈ ఆవిర్భావంలో పాలుపంచుకున్నటువంటి మండల నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, కోశాధికారి రవి,ఉపాధ్యక్షులు కమలాకర్, వార్డ్ మెంబర్ యామిని, శివాజీ, భూత్ అధ్యక్షులు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

కరీంనగర్,(విజన్ ఆంధ్ర) మార్చ్ 06,భారతీయ జనతా పార్టీ కరీంనగర్ సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ లోని టవర్ సర్కిల్ లో 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జోన్ కన్వీనర్ తణుకు సాయి కృష్ణ ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు.కరీంనగర్ సెంట్రల్ జోన్ లోని బిజెపి రాష్ట్ర, జిల్లా జోన్ నాయకులు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు , బిజెపి కుటుంబ సభ్యులందరికీ భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. 1980 ఏప్రిల్ 06 తేదీన అటల్ బీహార్ వాజ్ పాయ్ నేతృత్వంలో ఏర్పడిన బిజెపి దేశభక్తి, జాతీయవాదము, ఏకాత్మత మానవతావాదము , అంత్యోదయ మార్గంలో ప్రయాణిస్తుందన్నారు.. దేశభక్తి, జాతీయభావము కలిగిన కార్యకర్తలు బిజెపిలోనే ఉంటారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు రాజకీయ విలువలతో పాటు, సామాజిక స్పృహ సేవా తత్పరత కలిగి , పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, కే పీ చంద్ర, గొట్టేముక్కుల ఉమారాణి ,తాటి ప్రభావతి, జిల్లా కోశాధికారి వైద రామానుజం నాయకులు లడ్డు ముందడ, పుప్పాల రఘు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06,(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని కోటపల్లి, మల్లంపేట, నీల్వాయి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా అధికారులు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునేలా వివరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా అందిస్తున్న ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలలో వరి వంగడాలను తయారు చేయడానికి పాటించే పద్ధతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవనం, గ్రామంలో కంపోస్ట్ షెడ్ లో తయారు అవుతున్న ఎరువును పరిశీలించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పంచాయతీరాజ్ ఎ.ఈ. ప్రదీప్, గృహ నిర్మాణ శాఖ ఎ.ఈ. కార్తీక్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాలవ లో పడిన వ్యక్తి మృతి

కల్లూరు,ఏప్రిల్ 06(విజన్ ఆంధ్ర ) : నారాయణపురం గ్రామానికి చెందిన తొర్రికొండ వెంకటేశ్వర్లు తండ్రి చిన్న అంకాలు వయసు 50 సంవత్సరాలు అను వ్యక్తి గ్యాస్ సిలిండర్ కోసం వాచ్యనాయక్ తండా వెళ్లి తిరిగి నారాయణపురం వచ్చే క్రమంలో ఎన్ఎస్పి కాలువ కట్ట మీద వస్తుండగా తను నడుపుతున్న ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి కాలువలో పడి మరణించడం జరిగింది. కావున మృతుడు భార్య తొర్రికొండ మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు కల్లూరు ఎస్సై తెలిపారు .

## కాంగ్రెస్ పార్టీ లక్షటిపేట ఇంచార్జిగా ముజఫర్ అలీ ఖాన్



జన్నారం, ఏప్రిల్ 06 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ లక్షటిపేట ఇంచార్జిగా ముజఫర్ అలీ ఖాన్ ను ని యమించారు. మంచిర్యాల జిల్లా లోని లక్షటిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా జన్నారం మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముజఫర్ అలీఖాన్ ను సోమవారం రోజున పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ముజఫర్ అలీ ఖాన్ మాట్లాడుతూ లక్షటిపేట మండలంలో పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలను కలుపుకొని శక్తివంతం లేకుండా ఎల్లవేళలా కృషి చేస్తా నని తెలిపారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 6(విజన్ ఆంధ్ర) పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబామైన గజవెల్లి చంద్రమౌళి మృతి చెందరూ. వారి కటుంబానికి అండగా నిలిచిన పల్లెర్ల గ్రామ పంచాయతీ వాట్సప్ గ్రూప్ సభ్యుల ద్వారా జమ చేసిన మొత్తం 18,500 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో అంబోజు మచ్చగిరి నర్సింహా ఎండి రహీమ్ సాయిని వెంకటేశం పురుషోత్తం అశోక్ లోడి రాజు ఘర్షకోట నవీన్ లోడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..



సూర్యాపేట ఏప్రిల్ 06:(విజన్ ఆంధ్ర) : రైతులు ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కుప్పిరెడ్డిగూడెం, రాంకోటి తండాలో ఏఎల్ఎఫ్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని అన్నారు.రైతులు ప్రభుత్వ నిబంధన ప్రకారం తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. గతంలో 10 ఐకెపి సెంటర్లు ఉండేదని ఇప్పుడు 12 సెంటర్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి,వేంకటి శేఖర్ రెడ్డి, భూక్య జ్యోతి లింగ నాయక్,కాంగ్రెస్ నాయకులు కోతి గోపాల్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, గుణగంటి సతీష్, చింతమల్ల రమేష్, చెంచల నిఖిల్ నాయుడు, నాగేల్లి అరుణ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, టీఎంసీ శ్వేత, సిఓ సువర్ణ, సిఓ ఉమా,ఐకెపి నిర్వాహకులు ఉప్పమ్మ, రమణ, సునంద, కవిత, కనుక రేణుక, రాంకోటి తండా ఐకెపి నిర్వాహకులు జాటోత్ చిలకమ్మా, ధరావతు లక్ష్మి, ధరావత శైలజ, వార్డు ఇన్చార్జ్ వాజిదు, రైతులు సిహెచ్ యాదగిరి, నంద్యాల వెంకటురెడ్డి, బోలా వెంకట్ రెడ్డి, బోలా నాగేందర్ రెడ్డి, వేంకటి వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, వేంకటి సురేందర్ రెడ్డి, జాటోత్ మంతా, ధరావత్ కృష్ణ, మోతిలాల్, జాటోత్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తీవ్రమైన ఎండ,పెరుగుతున్న ఉష్ణోగ్రతలలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**- ఎండ,వడ దెబ్బ పై ప్రజారోగ్య సూచనల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 6 విజన్ ఆంధ్ర : జిల్లాలో వేసవిలో ముందుగానే ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వడదెబ్బపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బ కు గురయ్యే అవకాశం ఉందని ,అందువల్ల వడదెబ్బకు గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బ గురికాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలను పాటించాలని ,తప్పని పరిస్థితులలో బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు ,ద్రవ పదార్థాలు, ఓ. ఆర్ .ఎస్ పాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు . సన్నని వదులుగా ఉండే లేతరంగ దుస్తులు వాడటం, ధరించడం చేయాలని చెప్పారు . ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని ఉదయం,సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని తెలిపారు. చిన్న పిల్లలు గర్భిణీలు,వయో వృద్ధులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని,, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, ఉపాధి హామీ కూలీలు వడ దెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ,పని చేసే స్థలంలో తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు అలాగే ఐ.సి.డి.ఎస్ ఇతర శాఖల్లో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ని సంప్రదించాలని సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు. అన్ని ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను వైద్య సదుపాయాలను ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా, లేదా చూసుకోవాలని సూచించారు. నీటి నాణ్యతను పిపిఎం మీటర్లతో పరీక్షించాలని తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా, ఆహారం లేదా బయట ఆహారం తినకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హాస్టల్ వార్డెన్లు తాజా ఆహారం అందించాలని ఆదేశించారు. పిల్లలు , గర్భిణీలు సంరక్షణ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్‌వాడీ సిబ్బంది చిన్నపిల్లలను ప్రత్యేకంగా చూసుకోవాలని, వేడి సమయంలో బయట ఆడనివ్వకూడదని సూచించారు. బయటకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించాలని తెలిపారు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్య కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీటి పైపుల లీకేజీలు నివారించి, నీటి ట్యాంకులను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం తప్పనిసరి అని తెలిపార. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ మాట్లాడుతూ ఎండ వేడి వల్ల అధిక చమటలు రావడం, డీహైడ్రేషన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. అధిక జ్వరం, తక్కువ మూత్ర విసర్జన, దాహం, నాలుక ఎండిపోవడం, చర్మం ముడతలు పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. తీవ్రమైన సందర్భాల్లో పిల్లల్లో ఫిట్స్ రావడం, పెద్దల్లో హృద్రోగ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.. వీటిని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి అధిక ఉష్ణ తాపం ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు వేసవి తాపం నుండి పశువులను, అడవి జంతువులను రక్షించేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామాల్లో పశువులకు నీడ, తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నీటి గుంతలను మరమ్మతు చేయడం, కొత్తగా నిర్మించడం చేపట్టాలని సూచించారు. అటవీ శాఖ అధికారులు అడవుల్లో నీటి గుంటలు, నీటి సాసర్లు ఏర్పాటు చేసి జంతువులు, పక్షులకు తాగునీరు అందేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా తీవ్రమైన ఎండ,వడ దెబ్బ పై ప్రజారోగ్య సూచనలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాంరెడ్డి, జెడ్.పి. సి.ఈ.ఓ ఇంచార్ డి.పి.ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా వైద్య అధికారి డా.కృష్ణ, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.